
తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ
బుధవారం 02 ఏప్రిల్ 2025
పేజీలు-15

## 1100 అంతర్జాతీయ పోటీదారులు సహా 85,000 దాటిన వేవ్స్ 'క్రియేట్ ఇన్ ఇండియా' పోటీ దరఖాస్తులు




2025, మే 1 నుంచి 4 వరకూ ముంబయి వేదికగా జరిగే వేవ్స్ 'క్రియేటోస్పియర్'లో 32 పోటీల్లో ఫైనలిస్టులుగా నిలిచిన 750 మంది భాగస్వామ్యం ఈ ఏడాది మే 1 నుంచి 4 వరకు ముంబయి జియో వరల్డ్ సెంటర్ లో జరిగే ప్రపంచ దృశ్య-శ్రవణ, వినోదరంగ సదస్సు-వేవ్స్ లో భాగంగా - మిగతా2లో

# జూన్ వరకు భగభగలే







హైదరాబాద్

ఎయిర్ ఫ్రయర్.. 'నూనె'తో పనిలేకుండా ఫ్రై చేసి పెట్టే విద్యుత్ పరికరం. ఆరోగ్యం కోసం ఈ మధ్య చాలా మంది దీన్ని వినియోగిస్తున్నారు. ఇది మనం నిర్ణయించిన ఉష్ణోగ్రతలో వేడి గాలిని ఉత్పత్తి చేస్తుంది. ఆ గాలితో లోపలి వస్తువులు వేగిపోతాయి. అంటే మరిగే నూనె అవసరం లేకుండానే కూరగాయలైనా.. మాంసాహారమైనా 'ఫ్రై' అయిపోతుందన్నమాట. ఈ ఉపోద్ఘాతం అంతా ఎందుకంటే.. భారతదేశం ఓ 2-3 నెలల పాటు ఎయిర్ ఫ్రయర్ గా మారిపోనుంది. వినడానికి అతిశయోక్తిలా ఉన్నా.. వాతావరణ శాఖ హెచ్చరికలు అచ్చంగా అలాగే ఉన్నాయి. సాధారణంగా ఏప్రిల్, మే నెలల్లో భారత్‌లోని దాదాపు అన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయి. తెల్లటి మంచు దుప్పటి కప్పుకునే హిమగిరులు సైతం కరిగి పచ్చని పచ్చిక బయటపడుతుంది. ఇది ప్రతి వేసవిలో సర్వ - మిగతా2లో

## పూలే,అంబేద్కర్ స్పూర్తితో కులవివక్షపై ప్రతిఘటన పోరాటాలు




- ప్రవీణ్ పగడాల మృతిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలి
- పాస్టర్ ప్రవీణ్ చనిపోయి వారం అయింది అయినా ఇంతవరకు పూర్తి సమాచారం తెలియలేదు
- ఇతర మతస్తుల్లో ఎవరైనా ఈ విధంగా చనిపోతే రెండు రోజుల్లో విచారణ చేసి పూర్తి సమాచారం తెలిపేవారు

## కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలి

తూకంలో మోసం లేకుండా చూడాలి

డబ్బులు చెల్లింపులో జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలి

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలి

పోతారం (ఎస్) లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్



## జూన్ వరకు భగభగలే...

-మొదటిపేజీ తరువాయి

సాధారణమే. కానీ.. ఈ ఏడాది అలా కాదు అంటున్నారు భారత వాతావరణ శాఖ అధికారులు. ఈ వేసవిలో ముఖ్యంగా ఏప్రిల్ ? జూన్ మధ్య కాలంలో దేశంలోని అత్యధిక ప్రాంతాల్లో సాధారణం కంటే గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని హెచ్చరిస్తున్నారు. దేశంలోని పశ్చిమ, తూర్పు ప్రాంతాల్లో కొన్ని చోట్ల మాత్రం సాధారణ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ చీఫ్ మృత్యుంజయ్ మోహపాత్ర వెల్లడించారు.ఏప్రిల్ ? జూన్ మధ్య కాలంలో హీట్ వేవ్ (వేడి గాలులు) పరిస్థితులు సాధారణం కంటే ఎక్కువ సంఖ్యలో తలెత్తుతాయని అధికారులు అంచనా వేశారు. ఈ పరిస్థితి దేశంలోని ఉత్తర, తూర్పు, మధ్య ప్రాంతాలతో పాటు వాయువ్యంలో మైదాన ప్రాంతాల్లో ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. వేసవిలో వడగాలులు సహజమే. అయితే వడగాలులు తలెత్తే పరిస్థితులు రెట్టింపు అయ్యే అవకాశం ఉందన్నదే ఆందోళన కలిగించే అంశం.హీట్ వేవ్ పరిస్థితుల కారణంగా తీవ్రంగా ప్రభావితమయ్యే రాష్ట్రాల్లో రెండు తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కూడా ఉన్నాయి. ఈ జాబితాలో తెలుగు రాష్ట్రాలతో పాటు రాజస్థాన్, గుజరాత్, హర్యానా, పంజాబ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తర్ ప్రదేశ్, బిహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్తో పాటు ఉత్తర కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలు, తమిళనాడు ఉన్నాయి. ఏప్రిల్ నెలలో పూర్తి దక్షిణాన ఉన్న కొన్ని ప్రాంతాలు, వాయువ్య దిశలో ఉన్న కొన్ని ప్రాంతాలు మినహా దేశమంతటా సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని ఎఓఎ హెచ్చరిస్తోంది. రాత్రిపూట ఉష్ణోగ్రతలు సైతం సగటు కంటే ఎక్కువగా ఉంటాయని వెల్లడించింది.వేసవిలో ఎయిర్ ప్రయర్‌ను తలపించనున్న భారతదేశంలో విద్యుత్ డిమాండ్ కూడా పెరగనుంది. గత ఏడాది దేశవ్యాప్తంగా విద్యుత్ డిమాండ్ గరిష్ట స్థాయి మార్కు 250 గిగావాట్లను దాటింది. గత ఏడాది మే 30న ఇది సంభవించింది. అంతకు ముందు ఏడాదితో పోల్చితే ఇది 6.3% అధికం. ఈ లెక్కన ఈ ఏడాది ఇంతకు మించిన విద్యుత్ డిమాండ్ ఏర్పడనుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యుత్ ఉత్పత్తి సంస్థలు అందుకు తగ్గట్టుగా ప్రణాళికలు సిద్ధం చేసుకోక తప్పదని వాతావరణ శాఖ హెచ్చరికలను బట్టి అర్థమవుతోంది.ఓవైపు వాతావరణ శాఖ వేడి గాలులు, గరిష్ట ఉష్ణోగ్రతల గురించి హెచ్చరిస్తుంటే.. మరోవైపు సెంట్రల్ వాటర్ కమిషన్ దేశవ్యాప్తంగా జలాశయాల్లో నీటి నిల్వలపై ఆందోళన వ్యక్తం చేస్తోంది. అసలు

# కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలి

**హుస్నాబాద్, ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి):**



రైతులు కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం హుస్నాబాద్ నియోజకవర్గంలో పోతారం (ఎస్) లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సెర్ప్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. కొనుగోలు కేంద్రంలో రైతులు తెచ్చిన వరి ధాన్యం తేమ శాతం ను పరిశీలించారు. అనంతరం హమాలీ లతో, మహిళలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ జిల్లాలోనే మొదటీ వద్ద కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. రైతులు మెరుగైన తేమ శాతంతో మద్దతు ధర పొందాలని అన్నారు. పచ్చి వడ్ల పేరుతో పంటల వద్ద అమ్ముకునే ప్రయత్నం చేయొద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. కొనుగోలు కేంద్రంలో తూకంలో మోసం లేకుండా చూడాలన్నారు. డబ్బుల పేమెంట్ విషయంలో కూడా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. గతంలో ఓ రైతు మా గ్రామంలో ధాన్యం కొనుగోలు చేసుకుని పోయాడు డబ్బులు ఇవ్వలేదని నా దగ్గరికి వచ్చారని అలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే ప్రభుత్వమే మీ దగ్గర ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 8 వేల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేసుకుంటున్నాం అన్నారు. పంట రాకపోతే కొనుగోలు కేంద్రాలు కొన్ని ప్రాంతాలు ఆలస్యం అవుతున్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పండించిన వరి ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. రైతులకు సంబంధించి భవిష్యత్తులో ఇంకా అనేక ప్రయోజనాలు వచ్చేల నిర్ణయం తీసుకుంటుందన్నారు. సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నాం అని అగ్రికల్చరల్ పనిముట్లు మండల సమైక్యాల ద్వారా వచ్చేలా రైతులకు ఉపయోగపడేలా చేస్తున్నాం అని పేర్కొన్నారు. అనేక కార్యక్రమాల్లో మన మహిళలు ముందు ఉంటున్నారని మహిళా సంఘాల ద్వారా సోలార్ ప్లాంట్లు, ఇలా సమైక్య సంఘాల ద్వారా 600 ఆర్టీసి బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీ తీసుకుంటుందని వెల్లడించారు. ప్రభుత్వం అన్ని రకాలుగా మహిళలకు ప్రాధాన్య తెలుస్తుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే గ్రామాల్లో జరుగుతుందని అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు వస్తాయన్నారు. ఫేస్ -1, ఫేస్ -2 కింద ఇల్లు మొత్తం లేనివారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే విధంగా గ్రామంలో నిర్ణయం తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందులు ఉన్న రైతులకు, ఉద్యోగులకు, మహిళలకు, సంక్షేమ పథకాలకు ఎక్కడ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. మీ అందరి ఆశీర్వాదం ప్రభుత్వానికి ఇచ్చి సంక్షేమ పథకాలు ముందుకు తీసుకుపోయేలా ఆశీర్వదించండని కోరారు. వడ్ల తూకం విషయంలో ఎక్కడ కూడా అదనంగా తూకం చేయడం లేదని ఎక్కడైనా అదనంగా తూకం వేస్తే చర్యలు ఉంటాయన్నారు. అన్ని కేంద్రాల్లో స్వేచ్ఛగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు వేసవి కాలం దృష్టిలో ఉంచుకుని అన్ని సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలని తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్టు కాలువలు త్వరగా పూర్తిచేసి పంటలకు నీళ్లు అందిస్తాం రైతులకు ఇబ్బంది అయినా అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. త్వరలోనే నీళ్లు తీసుకువచ్చే బాధ్యత మాదన్నారు. కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పిస్తున్నాం: జిల్లా కలెక్టర్ మను చౌదరి జిల్లాలో మొత్తం 419 వరి ధాన్య కొను గోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నాం అని దాదాపు 3 లక్షలమెట్రిక్ టన్నుల వరి ధాన్యం వస్తుందని అంచనావేశం అని సెంటర్లలో ఎక్కడ ఎలాంటి ఇబ్బంది లు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం అని జిల్లా కలెక్టర్ మనో చౌదరి అన్నారు. అన్ని కేంద్రాలలో సన్న వడ్లు కొంటున్నాం. ప్రభుత్వ తరుపున వడ్లు మంచి ధరకు అమ్ముకోవాలని తెలిపారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తప్పకుండా తీసుకుంటారు అనే మెసేజ్ ను రైతులు మనసులో తీసుకెళ్ళి ఆత్మా ధైర్యంతో రైతులకు కేంద్రాలు రావాలని పిలుపునిచ్చారు. కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా అధికారులు అందరూ మీకు అందుబాటులో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మను చౌదరి, సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య ఇతర నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పూలే,అంబేద్కర్ స్ఫూర్తితో కులవివక్షపై ప్రతిఘటన పోరాటాలు

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 01:**

నేటి ఆధునిక యుగంలో కూడా గ్రామ సీమల్లో కులవివక్ష అంటరానితనం ప్రత్యక్షంగా పట్టణాల్లో పరోక్షంగా కొనసాగుతుందని కులం అనే పేరుట పాస్టర్ ప్రవీణ్ పగడాలని చంపడం చాలా విచారణకరణం దీనిని సహించబోము. ఏప్రిల్ నెలలో జరుగు ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు.

మంగళవారం అయిజా బ్రైట్ స్టార్ హై స్కూల్ లో నిర్వహించిన కేవీపీఎస్ జోగులాంబ గద్వాల జిల్లా స్థాయి సమావేశం కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎ,పరంజ్యోతి అధ్యక్షతన జరిగింది

ముఖ్యఅతిథిగా హాజరైన కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ..నేటికి దళితులకు గుడి ప్రవేశం లేని గ్రామాలు బతుకమ్మ ఆడనీయని గ్రామాలు, క్షవరంచేయకపోవడం,దసరా పండుగ సందర్భంగా జమ్మి ఆకు తెంపారని దాడి,హోటళ్ళలో రెండు గ్లాసుల పద్ధతి, పాఠశాలల్లో దళితులు మధ్యాహ్న భోజనం వంట చేస్తే విద్యార్థులు తినకపోవడం రచ్చబండ మీదకూర్చోనియ్యకపోవడం వంటి కులవివక్ష రూపాలుకొనసాగుతున్నాయని చెప్పారు పట్టణాల్లో దళితులకు ఇల్లు అద్దెకు ఇవ్వడం లేదన్నారు ఇంకా అనేక రూపాల్లో కుల వివక్ష అంటరానితనం కొనసాగుతుందన్నారు వీటన్నిటిని పారద్రోలటానికి ఉన్న చట్టాలు జీవోలు రాజ్యాంగబద్ధమైన హక్కులను పాలకవర్గాలు అమలుచేయడంలేదన్నారు,ఈ వివక్ష రూపాలపై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలు నిర్మించాలన్నారు ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా కేవీపీఎస్ ప్రకటించి పూలే అంబేద్కర్ జన జాతరలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. కుల వివక్షఅంటరానితనం ఎక్కడ కొనసాగితే అక్కడ ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటం నిర్మించాలన్నారు. కులవివక్షఅంటరానితనాన్ని సమూలంగా నిర్మూలనకు కేవీపీఎస్ సన్నద్ధం అవుతుందన్నారు




కులవివక్ష అంటరానితనం కులదురహంకారహత్యలు సాంఘిక బహిష్కరణలు జోగిని వ్యవస్థ ఇలాంటి వాటిని పారద్రోలటానికి ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు, రాజ్యాంగ హక్కులు, చట్టాలు అమలుకోసం ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు సామాజిక ఉద్యమ ప్రతిఘటన పోరాటాలను సామూహికంగా పౌర సమాజం కూడా బలపరచాలని ఆయన కోరారు

పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని పాస్టర్ కోర్టు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూములను రేవంత్ రెడ్డి సర్కార్ ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి లాగా వేలం వేస్తుందన్నారు ఆ భూముల రక్షణ కోసం పోరాడుతున్న విద్యార్థులను పోలీసుల అక్రమ అరెస్టులు తీవ్ర నిర్బంధం ప్రయోగిస్తున్నారని దీనిని కేవీపీఎస్ తీవ్రంగా ఖండిస్తున్నానున్నారు

కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి,రాజు మాట్లాడుతూ..

జిల్లాలో కూడా ఇంకా కొన్ని గ్రామాల్లో దేవాలయ ప్రవేశం లేకపోవడం వంటి కులవివక్ష కొనసాగుతుందన్నారు. ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా ప్రకటించుకొని వారి స్ఫూర్తితో కులవివక్షపై ప్రతిఘటన పోరాటాలు నిర్మిస్తామని చెప్పారు.జిల్లాలో అన్ని రాజకీయ పార్టీలు సంఘాలు సహకరించాలన్నారు కుల వివక్ష అంటరానితనం నేటికీ కొనసాగుతుండటం మన దేశం యొక్క హీనస్థితికి అద్దంపడుతుందన్నారు యువతరం ఇలాంటి సామాజిక రుగ్మతులను పారద్రోలటానికి సంసిద్ధం కావాలన్నారు కులదురహంకార హత్యలకు భావితరం బలవుతుందని చెప్పారు . ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కర్రెప్ప,రాష్ట్ర కమిటీ సభ్యులు మారన్న,జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ విజయ్ కుమార్,సంజీవ రాజు,యాపదిన్నె సుధాకర్,నాగరాజు, సవరన్న,విశ్రాంత, పదానోపాధ్యాయులు సూర్య సాగర్ ఎం బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు

# ప్రజపాలనలో ఇంత అప్రజాస్వామికమా.!

**– తెలంగాణలో ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఏది..!**
**– సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటయ్య**

పరిగి, ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి):
హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల మీద, యూనియన్ నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని సిపిఎం పరిగి ఏరియా కమిటీ తీవ్రంగా ఖండించింది. విద్యార్థి నాయకులను అక్రమంగా అరెస్టు చేసి రిమాండ్ చేసారని, వారిని తక్షణమే విడుదల చేయాలని, 400 ఎకరాల యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను విరమించాలని డిమాండ్ చేస్తూ నేడు హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ ప్రధాన ద్వారం దగ్గర మంగళవారం ధర్నాకు పిలుపు ఇవ్వడంతో ఈ ధర్నాను నిర్వీర్యం చేయాలని ఈ ధర్నాలో సిపిఎం శ్రేణులను పాల్గొనకుండా పరిగి పోలీస్ లు సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య, మండల నాయకులు ఎండీ. హబీబ్, యాదగిరి లను ముందస్తూగా అక్రమంగా అరెస్ట్ చెయ్యడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య అన్నారు. అనంతరం పరిగి పట్టణంలో ప్రెస్ మీట్ లో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య మాట్లాడుతూ ప్రజపాలనలో ప్రజల భూములు అమ్ము కుంటారా ఇదేమి ప్రజాల పలానా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామని, విశ్వవిద్యాలయాలను, విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకుని అమ్మకానికి పెట్టిందని, విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమిని అమ్మకానికి పెట్టవద్దని, యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారని అన్నారు. ఉన్నట్టుండి నిన్న పెద్ద ఎత్తున పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాంపస్‌లోకి బుల్డోజర్లతో ప్రవేశించారు. ప్రభుత్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాంపస్ స్థలంలో కూడా చదును చేయడం మొదలుపెట్టారు. ఇది సరైందికాదని ప్రశ్నించిన విద్యార్థులను 60 మందిని అమ్మాయిలతో సహా అరెస్టు చేసి రాత్రి 10 గంటల వరకు మాదాపూర్, రాయ్‌దుర్గ్, గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లలో నిర్బంధించారని తెలిపారు. పోలీసుల దాడిలో ఒక విద్యార్థి తల పగిలిందని అమ్మాయిల బట్టలు చింపారని, రక్తాలు కారే విధంగా గీసి మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేయడం అభ్యంతరకరమని అప్రజాస్వామికం అన్నారు. 400 ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థుల మీద కేసులు ఉపసంహరించి తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.




# వడ దెబ్బ కు గురి కాకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి....

**– ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుజల.**

మోమిన్ పెట్ మార్చి 1 ప్రజా జ్యోతి
ప్రజలు ఎండాకాలంలో ఎక్కువ మంది వడదెబ్బకు గురి అవుతున్నారు అలా కాకుండా తగుజాగ్రతలు తీసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ సుజల పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. వడదెబ్బ దీనినే ఎండదెబ్బ అంటారు ఎక్కువ ఉష్ణోగ్రతల తాకిడికిగూరైన కారణంగా శరీరంలోని వేడిని నియంత్రించే విధానం విఫలమైై ప్రాణాపాయ స్థితి ఏర్పడడం చాలా వేడి అయిన వాతావరణం లేదా చురుకైన పనుల వలన శరీరం అధిక వేడినీ తట్టుకోలేనప్పుడు ఇది సంభవిస్తుంది అని అన్నారు. వడదెబ్బకు గురైతే కనబడే లక్షణాలు. శరీర ఉష్ణోగ్రతతో పాటు వారి ప్రవర్తనలో మార్పు కనబడుతుంది గుండె ఎక్కువగా కొట్టుకోవడం. శ్వాస ఎక్కువగా లేదా తక్కువగా తీసుకోవడం, రక్తపోటు ఎక్కువగా లేదా తక్కువగా ఉండడం, చెమట పట్టకపోవడం , చిరాకు లేదా కంగారుగా లేదా అపస్మారక స్థితిలో ఉండడం, తలపోటు పెద్ద వారిలో స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు కనబడతాయి. వడదెబ్బ ఎలా ఆపాలి. వడదెబ్బ తగలకుండా ఉండడానికి బయట పనులు చేసేటప్పుడు ఎక్కువగా పానీయాలు తాగి శరీర ఉష్ణోగ్రత నీ మామూలు స్థితిలో ఉండేలా చూసుకోవాలి, కెఫిన్ మద్యానికి దూరంగా ఉండాలి, శరీరానికి సరిపడ నీటిని తాగడం వలన వడ దెబ్బకు గురికాకుండా ఉండాలి.



# నిరుపేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం

సిద్దిపేట (ప్రజా జ్యోతి )
తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న నిరుపేదలకు నేటి నుంచి ప్రతి నెల సన్న బియ్యం అందజేస్తాం అని కాంగ్రెస్ ది ప్రజా సంక్షేమ ప్రభుత్వం అని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్దిపేటలో 10. 14.34. 43 వార్డులలో రేషన్ కార్డు దారులకు డిసిఎస్వో తనుజ రెవెన్యూ అధికారులతో కలిసి సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతినెల రేషన్ కార్డులో ఉన్న వ్యక్తులకు ఒక్కొక్కరికి 6 కిలోలు చొప్పున బియ్యాన్ని అందజేస్తాము అని అన్నారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ఆకలితో అలమటిస్తున్న వారికి అండగా ఉండేందుకే సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రారంభించారని అన్నారు. నిరుపేదలకు సన్న బియ్యం అందించాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సాహోసపేతమైన నిర్ణయం తీసుకున్నారు అని అన్నారు. గత పది సంవత్సరాల కెసిఆర్ పాలనలో నిరుపేదలకు సన్న బియ్యం అందిస్తాం అన్న ఆలోచన కూడా లేకుండా పోయింది అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుంది అని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అన్ని ఒక్కొక్కటిగా నెరవేరుస్తాము అని అన్నారు. అర్హుల అందరికీ త్వరలోనే రేషన్ కార్డులు కూడా ప్రభుత్వం అందజేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఉపాధ్యక్షులు వంగరి నాగరాజు బొమ్మల యాదగిరి. మార్క సతీష్ గౌడ్, మహిళా జిల్లా అధ్యక్షురాలు ముద్దాం లక్ష్మి ఆలకుంట మహేందర్ ప్యాయ్యావుల ఎల్లం పూర్ణిమ బుచ్చిరెడ్డి కలిముద్దీన్ గయాజుద్దీన్ వహాబ్ అజ్మత్ మజార్ మలిక్ సలీం చెంది శీను అరవింద్ ఎర్రబోయిన రాజిరెడ్డి రాకేష్ సన్న రజిని నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు

# ఎండ కోడలకు ఉపాధి హామీ ప్రజలు ఇబ్బందులు

**– వేసవికాలం ఎండలు మెండుగా ఉపాధి హామీ కూలీలు అవస్థలు**



మోమిన్ పెట్ ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి )
గ్రామాలలో ఉపాధి హామీ కూలీ పనులు చేసే లబ్ధిదారులు ఎండలు ఎక్కువ కావడంతో వేసవికాలం ఎండ కోడలు కొట్టి ఉపాధి హామీ కూలీలు ఇబ్బందులకు గురి అవుతున్నారు అధికారులు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఉంచడం వలన ఉపాధి హామీ కూలీలు పనులు సరిగా చేయలేక ఎండలు ఎక్కువగా ఉండటం వలన ప్రజలకు ఆరోగ్య ఇబ్బందులు గురి అవుతున్నారు అధికారులు ఉపాధి హామీ కూలీలకు త్రాగటానికి నీళ్లు కూడా సప్లై చేయలేక పోతున్నారు పనులు చేసి వస్తుంటే ఎండకోడలకు ఉపాధి హామీ కూలీలు అనారోగ్య బాధలు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు అధికారులు వెంటనే స్పందించి ఉపాధి హామీ కూలీలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని వారు కోరారు ఉపాధి హామీ పనిచేసే లబ్ధిదారులకు సమయం తగ్గించాలని అన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



జగదేవపూర్: ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి)
జగదేవపూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన రాచకొండ బచ్చమ్మ గారి కుటుంబాన్ని మంగళవారం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుద్ద నాగరాజు పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్, రాచకొండ యాదగిరి, నాయకులు దాచారం కనకయ్య, బత్తిని శ్రీనివాస్ నర్సింలు, బచ్చలి భాస్కర్, ప్రశాంత్ ,రాచకొండ సీతయ్య, వడ్లకొండ శ్రీనివాస్, రాచమల్ల నర్సింహులు, సన్నీ , శ్రీకాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మకమైన నిర్ణయం సన్న బియ్యం

**– కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి**

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి నటు వంటి సన్న బియ్యం పథకానికి ఎంతో ఆదరణ లభిస్తుందని జిహెచ్ఎంసి కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు డివిజన్ పరిధిలోని ఏ క్వాటర్స్ లో చౌక ధరల దుకాణం వద్ద సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా పాల్గొని పంపిణీ చేశారు ఈ సందర్భంగా కార్పొ రేటర్ మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలు ఈ పథకాన్ని సద్వి నియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు డివిజన్ అధ్యక్షుడు నరసింహ యాదవ్ మరియు శేఖర్ రెడ్డి పాశం అశోక్ సాయి కిరణ్ గౌడ్ భూపతి రెడ్డి హరినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## యువ వికాసం పథకం దరఖాస్తును అందరూ సద్వినియోగం చేసుకోవాలి.

**– బిడిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు**



రాయపోల్ ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని మంగళ వారం గజ్వేల్ విలేఖరుల పత్రిక ప్రకటన ద్వారా దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు కోరారు. ఈ సందర్భంగా బ్యాగరి వేణు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యువ వికాసం పథకం దరఖాస్తు తేదీ ఈ నెల 14 వరకు పెంచింద న్నారు , ఈ పథకాన్నికి ఎస్సీ,ఎస్టీ మైనార్టీ లు, ఓబీసీలు అందరూ దరఖాస్తు చేసుకోవాలని ఈ పథకంలో 75 స్కీంలు ఉన్నాయ న్నారు. దరఖాస్తు చేసుకోవడానికి దరఖాస్తుదారునికి కావలసిన ధ్రువీకరణ పత్రాలు ఆధార్ కార్డ్, బ్యాంక్ ఖాతా బుక్,కులం ఆదాయం సర్టిఫికెట్, పాన్ కార్డ్, పాస్ ఫోటో,మీ ఫోన్ నెంబర్ తో మీ సేవలో ద్వారా అందరూ దరఖాస్తు చేసుకొని స్వయం ఉపాధిపై ప్రభుత్వం చేపట్టిన ఈ పథకాన్ని అందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణ, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## సొమ్ము కేంద్రానిది సోకు రాష్ట్ర నిధి

**– బిజెపి మండల అధ్యక్షుడు మట్ట నరేష్ గౌడ్**




కల్వకుర్తి, ఏప్రిల్ 1( ప్రజా జ్యోతి):

రేషన్ బియ్యం పంపిణీ పై సీఎం గొప్పలు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కరోనా సమయం నుంచి దేశవ్యాప్తంగా ఉచితంగా తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి నా దేశ ప్రజలందరూ ఆకలితో అలమటించొద్దని ఉచితంగా రేషన్ బియ్యం పంపిణీ ప్రారంభి చడం జరిగిందని కల్వకుర్తి బిజెపి మండల అధ్యక్షుడు మట్ట నరేష్ గౌడ్ పేర్కొన్నారు సొమ్మొకడిది సోకుడిది అన్నట్టుగా ఉన్నది రాష్ట్ర ప్రభుత్వ వైఖరి. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వంతమ ఖాతాలో వేసుకొని గొప్పలు చెప్పుకుంటున్నారు. దేశవ్యాప్తంగా రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు ఉచిత బియ్యం ఇవ్వడానికి దాదాపు పదివేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంది ఒక్కొ కిలోకి 40 రూపాయల చొప్పున కేంద్ర ప్రభుత్వం కొని బీద ప్రజలకు ఉచితంగా రేషన్ బియ్యం పంపిణీ చేయడం జరుగుతుంది కానీ రాష్ట్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ఫోటో లేకుండా రాష్ట్రంలో తామే ఇస్తున్నామని గప్పాలు కొట్టుకుంటున్నారు.

# ప్రజపాలనలో ప్రజల భూములు అమ్ముకుంటారా..!

**– బహుజన్ ముక్తి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్ట్యా నాయక్**




పరిగి, ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి)

400 ఎకరాల హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను విరమించాలని డిమాండ్ చేస్తున్నామని, హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల మీద, విద్యార్థి సంఘాల నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని బహుజన్ ముక్తి పార్టీ తీవ్రంగా ఖండించింది. విద్యార్థి నాయకులను అక్రమంగా అరెస్టు చేసి రిమాండ్ చేసారు. వీరిని తక్షణమే విడుదల చేయాలని, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను విరమించాలని అన్నారు. హైడ్రాబాద్‌ను మరో ఢిల్లీ చెయ్యాలను కుంటున్నారా పోల్యూషన్ పెంచడానికి సీఎం ప్రయత్నారా అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి భారత్ సముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద్ నాయక్ మాట్లాడుతూ ప్రజపాలనలో ప్రజల భూములు అమ్ముకుంటారా..! ఇదేమి ప్రజ పాలనా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. హైదరాబాద్ విశ్వ విద్యాల యానికి కేటాయించిన భూమిని అమ్మకానికి పెట్టవద్దని, యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ నాయక త్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారు. ఉన్నట్టుండి నిన్న పెద్ద ఎత్తున పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాంపస్‌లోకి బుల్డోజర్లతో ప్రవేశించారు. ప్రభుత్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాంపస్ స్థలంలో కూడా చదును చేయడం మొదలుపెట్టారు. ఇది సరైందికాదని ప్రశ్నించిన విద్యార్థులను 60 మందిని అమ్మాయిలతో సహా అరెస్టు చేసి రాత్రి 10 గంటల వరకు మాదాపూర్, రాయదుర్గ్, గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించారు. పోలీసుల దాడిలో ఒక విద్యార్థి తల పగిలింది. అమ్మాయిల బట్టలు చింపారు. రక్తాలు కారే విధంగా గీరారు. పైగా మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేసారు. ఇది అభ్యంతరకరం. అప్రజా స్వామికం అన్నారు. 400 ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థుల మీద కేసులు ఉపసంహరించి తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా బీఎంపీ పార్టీ, భారత్ ముక్తి మోర్చా, లంబాడి హక్కుల పోరాట సమితి ప్రజా సంఘాల ను వివిధ పార్టీలను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బీఎంపీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నేనావత్ హరి నాయక్, బీఎంపీ పార్టీ , ఎల్ హెచ్ పి ఎస్ దోమ మండల అధ్యక్షులు రవీందర్ నాయక్, మూడవత్ బాబ్య నాయక్, మూడవత్ రవీందర్ నాయక్ బీఎంపీ దోమ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి సన్నబియ్యం పంపిణి

**– ఏఎంసి చైర్మన్ నరేందర్ రెడ్డి**



జగదేవపూర్: ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి)

కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి పేదలపై చిత్తశుద్ధి తో ప్రతి పేదవాడు పేదవాడిగానే మరణించద్దు ప్రతి పేదవాడి కనీస అవసరమైన తినే తిండి విషయంలో పేద వాడి కలగా మిగిలిపోయిన సన్నబియ్యం తినాలానే కోరిక దశబ్దల కళ కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నెరవేర్చరన్నారని ఏఎంసి చైర్మన్ నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం జగదేవపూర్‌లో రేషన్ దుకాణంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందన్నారు. పేదలు కొన్ని ఏళ్లుగా దొడ్డు బియ్యంతోనే కుటుంబ పోషణ నిర్వహించుకున్నా రని ప్రతి కుటుంబానికి సన్న బియ్యం ఇస్తామని ఎన్నికల సందర్భంలో ఇచ్చిన మాటను సీఎం రేవంత్ రెడ్డి నేడు నిజం చేసిరని ఇది నిరంతరం కొనసాగుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమన్నారు. అలాగే నూతనంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. యువత ఉపాధి పొందాలని ఉద్దేశంతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరు నిరుద్యోగులు రాజీవ్ యువ వికాస పథకానికి దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, కొండపోచమ్మ మాజీ చైర్మన్ మల్లేశం, పట్టణ అధ్యక్షులు నర్సింహారెడ్డి ,మాజీ ప్రజా ప్రతినిధులు మహేందర్ రెడ్డి, మహేష్ యాదవ్, కరుణాకర్, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ బాలేశం గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యులు మునీర్, నాయకులు అమరారామ్, శ్రీనివాసరావు, రాజు, వెంకటేష్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా క్యారమ్స్ పోటీ



అలంపూర్, ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి) :


జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలోని సంతోష్ నగర్ కాలనీలో అంబేద్కర్ జయంతి సందర్భంగా గత రెండు రోజులుగా క్యారమ్స్ పోటీలను నిర్వహించారు. మంగళవారం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అలంపూర్ ఎస్సై పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ప్రస్తుత సమాజంలో ఆన్ లైన్ మోసాలకు గురికాకుండా, భౌతిక ఆటలకు ప్రాముఖ్యత ఇవ్వాలని సూచించారు. ఆన్ లైన్ బెట్టింగ్‌ల వలన యువత బంగారు భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దండి అని తెలియజేశారు. శాస్త్ర సాంకేతిక రంగం అనేది మన పురోభివృద్ధికి తోడ్పడాలే గాని తిరోగమనం కాకూడదు అని సూచించడం జరిగింది. క్యారమ్స్ పోటీలో గెలుపొందిన మొదటి బహుమతి విజేతలు బి.జయన్న, డి.రాజశేఖర్ మరియు రెండవ బహుమతి విజేతలు ఎస్.మద్దిలేటి, బి మద్దిలేటిలకు ఎస్‌ఐ వెంకటస్వామి బహుమతులను అందజేయడం జరిగింది. కార్యక్రమంలో నిర్వాహకులు డి.రాజేష్, ఎస్.రాజు, జి.వర్మ, జి.బాబు కార్యక్రమంలో సంతోష్ నగర్ కాలనీ పెద్దలు, యువకులు పాల్గొనడం జరిగింది.

# రామకోటి రామరాజుకు గోటి తలంబ్రాలు అందజేసిన దుబ్బాక బాలాజీ దేవాలయం

**- భద్రాచల రామయ్య కల్యాణానికి దుబ్బాక నుండి 50కిలోలు**

**- కళశాలలో గోటి తాలంబ్రాలు అందజేసిన కమిటీ సభ్యులు**

**- రామభక్తిలో ముందున్న దుబ్బాక: రామకోటి రామరాజు**



రాయపోల్ ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి

శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు భద్రాచల రామయ్య కల్యాణానికి 250కిలోల గోటి తలంబ్రాలు అందించాలని సంకల్ప దీక్షతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది భక్తులచే రామనామ స్మరణ చేపిస్తు గోటి తలంబ్రాలు సిద్ధం చేపించారు. మంగళ వారం దుబ్బాక బాలాజీ దేవాలయాలో గోటి తలంబ్రాలకు ఆలయ కమిటీ వారు ప్రత్యేక పూజలు జరిపి సంస్థ అధ్యక్షులు రామకోటి రామ రాజు గారికి 50కిలోల గోటి తలంబ్రాలు అందించారు. దుబ్బాక చుట్టు ప్రక్కల గ్రామాల నుండి వేలాది భక్తులు వడ్లను ఒలిచి అందించిన్నవి. సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు మాట్లాడుతూ భద్రాచల సీతారాముల కల్యాణానికి ముచ్చటగా మూడోసారి అందజేస్తున్నామన్నారు. మొదటి సారి 20కిలోలు, రెండోసారి 150కిలోలు, ఇప్పుడు మూడోసారి 250కిలోలు అందజేస్తామన్నారు. ప్రతి గ్రామాన్ని రామనామంతో తట్టి లేపానని వారిలో రామభక్తిని నెలకొల్పానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ఆచ్చి లక్ష్మీ నర్సింహా ఆచార్య, చైర్మన్ వడ్లకొండ శ్రీధర్, వైస్ చైర్మన్ చింత నాగేందర్, కార్యదర్శి రాజు, ఆలయ పతినిధులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వ అర్హులైన ప్రతి కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ



తొగుట ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి ):

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న ఉచిత సన్న బియ్యం పథకం మంగళవారం రోజున తొగుట మండలం కాన్గల్ గ్రామంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. నేడు ఈ ప్రజాస్వామ్య బద్ధంగా జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ పాలనల్లో చూస్తున్నాము. సీఎం రేవంత్ రెడ్డి నేడు అక్రమార్కుల దోపిడికి కళ్లెం వేసి పేదోని కడుపు నింపుతుండు. శ్రీమంతుడు తినే సన్నబియ్యం బువ్వను నేటి నుండి తెలంగాణ రాష్ట్రంలోని పేద వర్గాలకు తినిపిస్తుండు. పేదల పై చిత్తశుద్ధితో ప్రతి పేదవాడు పేదవాడి గానే మరణించద్దు ప్రతి పేదవాడి కనీస అవసరమైన. తినే తిండి విషయంలో పేదవాడి కలగా మిగిలిపోయిన సన్న బియ్యం తినాలని కోరిక దశాబ్దల కళ కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నెరవేర్చారన్నారని చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నేటి నుండి రాష్ట్రంలో మూడు కోట్ల 10 లక్షల రేషన్ కార్డు ఉన్నవాళ్లు అందరూ ఈ సన్న బియ్యం పొందబోతున్నారని గత ప్రభుత్వంలో ఇస్తున్న దొడ్డు బియ్యాన్ని రేషన్ షాప్‌ల వారితో అక్రమంగా కిలో పది రూపాయలకు కొనుగోలు చేసి ఆ బియ్యాన్ని మిల్లర్ల మాఫియా రీసైకిలింగ్ చేసి ప్రభుత్వానికి కిలో 40 రూపాయలకు అమ్మి వాటితో కోట్లకు పడిగెత్తారు... అప్పటి ప్రభుత్వం మిల్లర్లతో కుమ్మక్కై కోట్లను దోచుకున్నారని.పేదోనికి నాలుగు మెతుకులు పెట్టలేక పోయారని భావించిన సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకొని మిల్లర్ల దోపిడీపై ఉక్కు పాదం మోపిందని దాని ద్వారా తెలంగాణలోని తెల్ల రేషన్ కార్డులో పేరున్న ప్రతి ఒక్కరికి ఆరు కిల్లోల సన్నబియాని ఉచితంగా పంపిణీ చేస్తుందని చెరుకు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు ఇట్టి కార్యక్రమంలో తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే సన్న బియ్యం ఇస్తున్న ఏకైక ప్రజా ప్రభుత్వం

**- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి**



అడ్డాకుల. ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి)

దేశంలోనే రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రజా ప్రభుత్వమని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం బూత్పూర్ మండలం తాటికొండ, మూసాపేట మండలం వేముల గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అప్పులకు మిత్తి కట్టుకుంటూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని, శ్రీమంతులే కాదు పేదలు కూడా సన్న బియ్యం తినాలన్నది ప్రజా ప్రభుత్వ ఆకాంక్ష అని, ఆహార భద్రత చట్టం తీసుకువచ్చి, రేషన్ షాపులు ప్రారంభించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని, దేశంలోనే పేదలకు సన్న బియ్యం ఇస్తున్న ఘనత ప్రజా ప్రభుత్వానిదని గుర్తు చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 10 లక్షల ఆరోగ్యశ్రీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకే గ్యాస్ సిలిండర్, 2 లక్షల రుణమాఫీ, వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ పథకాలను ఇప్పటికే ప్రారంభించామని తెలిపారు. దేశ చరిత్రలోనే రైతులకు ఏక కాలంలో 21 వేల కోట్లతో 25 లక్షల మంది రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేశామని, బిఆర్ఎస్ పదేళ్లు చేయలేనిది ఒక్క సంవత్సరంలో చేసి చూపించామని, అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే 58 వేల ఉద్యోగాలు ఇచ్చామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల లబ్ధి జరుగు తుందని పేర్కొన్నారు. అనంతరం వేముల గ్రామంలో హైమాస్ట్ లైట్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మూసాపేట మండల అధ్యక్షులు శెట్టి శేఖర్, మాజీ జెడ్పిటిసి బాల నరసింహులు, మాజీ ఎంపిటిసి గోవర్ధన్ సాగర్, గ్రామ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అత్యాచార ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలి

**- బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్**



కల్వకుర్తి, ఏప్రిల్ 1( ప్రజా జ్యోతి):

ఉరుకొండ పేట ఆంజనేయ స్వామి దేవాలయం సమీపంలో వివాహిత పై దుండగులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డ ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ డిమాండ్ చేశారు మంగళవారం ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. సీఎం సొంత జిల్లాలో ఇంత ఘోరం జరిగితే ఆయన స్పందించకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. దుండగులను గ్రామ బహిష్కరణ చేయాలని డిమాండ్ చేశారు.

# నూతనంగా ఎన్నికైన కల్వకుర్తి తాలూకా మిల్లర్ల అసోసియేషన్ కమిటీకి ఘనసన్మానం



కల్వకుర్తి, ఏప్రిల్ 1( ప్రజా జ్యోతి)

ఇటీవల నూతనంగా ఎన్నికైన కల్వకుర్తి తాలూకా మిల్లర్ అసోసియేషన్ కమిటీని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత మాజీ మిషన్ భగీరథ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఘనంగా సన్మానించారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని కన్యకా పరమేశ్వరి దేవాలయం ఆవరణలో అధ్యక్షుడిగా ఎన్నికైన బాలకృష్ణ , కోశాధికారి రవిని మిగతా కమిటీ సభ్యులను సన్మానించిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలుపుతూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానంలో నిలవాలన్నారు మిల్లరల సమస్యలపై నిరంతరం తోడ్పాటు అందించాలని నూతన కమిటీకి తెలిపారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సూర్యప్రకాష్ రావు, బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు దారమోని గణేష్, గోవింద్ కృష్ణయ్య, కల్వ ఆంజనేయులు, రామస్వామి, శ్రీనివాసులు, రాఘవేందర్ ఆర్యవైశ్య సభ్యులు పాల్గొన్నారు.

# సర్దార్ నగర్ గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం

షాబాద్ ఏప్రిల్ 1(ప్రజా జ్యోతి)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఈరోజు సర్దార్ నగర్ గ్రామంలో మాజీ సర్పంచ్ మునగపాటి నరసింహులు ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది . ఇట్టి కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు బొందిలి సంతోష, మాజీ వార్డు సభ్యులు ఖలీల్ దదాక, గుండాల గోపాల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## పొలిటికల్ జేఏసీ తాలూకా నాగరాజును సన్మానించిన సామాజిక డాక్టర్ ప్రేమ్ కుమార్

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 01:



జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రం బీచు పల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ యువ నాయకుడు బీచు పల్లి తెలుగు నాగరాజుకు పొలిటికల్ జేఏసీ తాలూకా అధ్యక్ష పదవి వచ్చిన శుభ సందర్భం గా సామాజిక విప్లవక వరుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ మర్యాద పూర్వక ంగా కలిసి వారిని పూల బొకే శాలువాతో సన్మానం చేసి స్వీట్ తినిపించుకోవడం జరిగింది, వారు ఈ పదవి తోనే ఆనంద పడకుండా అంచలంచలాగా ఎదిగి పేదలకు సహాయం చేస్తూ వారికి ఇచ్చిన పదవికి న్యాయం చేకూర్చాలని డాక్టర్ ప్రేమ్ కుమార్ తెలియజేశారు,ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు తెలుగు వెంకటన్న మరియు తదితరు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వ ఉగాది కానుక సన్న బియ్యం

**- కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపాల్ ముదిరాజ్**

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి



చంపపేట్ డివిజన్ పరిధిలోని పేద ప్రజల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం అని సీనియర్ కాంగ్రెస్ లీడర్ గోపాల్ ముదిరాజ్ అన్నారు ప్రతి రేషన్ కార్డు పై ఆరు కిలోల సన్న బియ్యం ఇవ్వను న్నారు అని కుటుంబంలొ ఎంత మంది ఉంటే అంత మందికి ఆరు కిలోలు చొప్పున ఇవ్వడం జరుగుతుందని అన్నారు ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా పాలన ప్రభుత్వం లక్ష్యంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు ప్రవేశపెట్టిన ఉగాది కానుక సన్న బియ్యం పథకాన్ని ఏప్రిల్ మొదటి తారీకు నుండి ప్రారంభించడం జరిగిందని అన్నారు ఎల్బీనగర్ ఇన్చార్జ్ మధు యాష్కీ గౌడ్ గారి ఆదేశాలు మేరకు అన్ని రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ జరిగింది అని ఈ సందర్భంగా అన్నారు.

## నూతన మకోన్స్ డే కేర్ స్కూల్ ప్రారంభం



అబ్దుల్లాపూర్మెట్ ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి)

హయత్ నగర్ కోలన్ శివారెడ్డి నగర్ కాలనీ లోని నూతనంగా ఏర్పాటు చేసిన మకోన్స్ డే కేర్ స్కూల్ ను జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, స్థానిక కాలనీ సంక్షేమ సభ్యులు వివిధ ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కొప్పుల మాట్లాడుతూ చిన్నపిల్లలకు ముందుగా స్కూల్ లోకి వెళ్లే అలవాటును నేర్పించేందుకు డే కేర్,ప్రీ స్కూల్స్‌ను ఏర్పాటు చేయడం జాయిన్ అయినా పిల్లలను కేర్ తీసుకోవడం ఎంతో కష్టమైనప్పటికీ ఎంత ఓపికగా నిర్వహించడం అభినందనీయం అన్నారు. చిన్న పిల్లలకు సంబంధించిన ఆట వస్తువులు ఏర్పాటు చేసిన ప్రీస్కూల్లో విశాలమైన ఆహ్లాదకరమైన క్లాస్ రూములను ఏర్పాటు చేశారని అదేవిధంగా తమ డివిజన్ పరిధిలో ప్రీస్కూల్ ను ఏర్పాటు చేసినందుకు యజమాన్యం లక్ష్మీ ప్రసన్న కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, కుంట్లూర్ గ్రామ వార్డ్ కౌన్సిలర్లు, బిజెపి డివిజన్ అధ్యక్షులు మునగాల హరీష్ రెడ్డి, కొండల్ రెడ్డి, బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రభుత్వం సంక్షేమ పథకాలలో భాగంగా సన్న బియ్యం పంపిణి

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 01:



తెలంగాణ కాంగ్రెస్ ప్రజా పాలనలో భాగంగా సన్న బియ్యం సరఫరా అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు ఎర్రవల్లి మండల పరిధిలోని వీరాపురం గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో అందెబోయిన్ వెంకటేష్ యాదవ్ ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాల్గొని సన్న బియ్యం పంపిణీ చేసిన అనంతరం వెంకటేష్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి ప్రజల పక్షపాతి ప్రజాపాలన ప్రభుత్వం అండగాఉంటుంది అని ప్రజలకు వివరించడం జరిగింది. వారితోపాటు వీరాపురం మాజీ సర్పంచ్ రాముడు,తిమ్మారెడ్డి, హుస్సేన్, కర్రెడ అంజి ఎర్రవల్లి మాజీఉప సర్పంచ్ వెంకటన్న, బీసన్న, రవీంద్రబాబు, డీలర్ రాథోడ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి: హెడ్ కానిస్టేబుల్ బలరాం

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి):



వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని మరియు వాహనాలకు సంబంధించిన సరియైన పత్రాలు (డ్రైవింగ్ లైసెన్స్, ఆర్ సి, ఇన్సూరెన్స్, పొల్యూషన్) కలిగి ఉండాలని హెడ్ కానిస్టేబుల్ బలరాం తెలిపారు. మంగళవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలో హెడ్ కానిస్టేబుల్ బలరాం పోలీస్ స్పెషల్ పార్టీ సిబ్బందితో వాహనాల తనిఖీలు నిర్వహించి సరియైన పత్రాలు లేని వారికి జరిమానా విధిస్తూ, వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ బలరాం మాట్లాడుతూ వాహనదారులు ముఖ్యంగా వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు తప్పకుండా కలిగి ఉండాలని తెలిపారు. మరియు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల చాలావరకు రోడ్డు ప్రమాదాలు జరుగుతు న్నాయని మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే కార్ అద్దలకు బ్లాక్ ఫిలిం ఉపయోగించరాదని ఎవరైనా కార్ అద్దాలకు బ్లాక్ ఫిలిం ఉపయోగిస్తే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ గారు తెలిపారు. వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కొన్ని సూచనలు చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదు. వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించవలెను. వాహనదారులు ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా రోడ్డుపై వాహనాలను పార్కు చేయరాదు. టూ వీలర్స్ పై ఇద్దరకు మించి ప్రయాణించరాదు. సెల్ఫోన్ డ్రైవింగ్ చేస్తూ వాహనాలు నడపరాదు. ఆటోలలో ఎక్కువ మంది పిల్లలను మరియు కూలీలను ఎక్కించు కోరాదు. ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంతవరకే ప్యాసింజర్ ఎక్కించు కోవాలి. మితిమీరిన వేగంతో వాహనాలను నడప రాదని సూచించారు. పరిమిత వేగంలో వాహనాలు నడపాలి ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని హెడ్ కాని స్టేబుల్ బలరాం కోరారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఇట్టి వాహనాల తనిఖీలో హొంగార్డ్ నరేష్, పోలీస్ స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శవ రాజకీయాలకు పాల్పడుతున్న మాజీ ఎమ్మెల్యే

కల్హే ర్.1. ఏప్రిల్. ప్రజా జ్యోతి



సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రం కల్హేర్ లో జరిగిన యువకుడి హత్య పై కాంగ్రెస్ యువ నాయకుడు గైని దేవిదాస్ స్పందిస్తూ శవ రాజకీయాలకు పాల్పడుతున్న మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి పూర్తి పరిజ్ఞానం. పరివర్తతో జరిగిన సంఘటనపై ఆరా తీసిన తర్వాతనే ఇతరులపై అబాండాలు వేయాలని కల్పిత మాటలను పట్టించుకోకుండా నిజ నిజాలు తెలుసుకోవాలని సూచించారు. గత రెండు రోజుల క్రితం హరిసింగ్ 49 అనే టీ.ఆర్.ఎస్ యువ కార్యకర్త హత్యకు గురయిన విషయం విధితమే. అయితే ఈ హత్యను కాంగ్రెస్ పార్టి వారు చేయించి నట్లు రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ పార్టి వారి పైన నిరాధార ఆరోపణలు చేశారు. చివరకు పోలీసుల దర్యాప్తులో నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి కీ చెందిన అనుచరుని బావ ను దోషిగా తేల్చారు. దీనితో కాంగ్రెస్ పార్టి నాయకులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే గారూ శవరాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు అదేవిధంగా ఇతర పార్టీల పై బుర్ద చల్లి రాజకీయ పబ్బం గడుపుకోవడం మానుకోవాలన్నారు ఏదైనా మాట్లాడేముందు నిజాలు తెలుసుకొని మాట్లాడాలని కాంగ్రెస్ పార్టి నాయకుడు గైని దేవదాస్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టి అధ్యక్షుడు బి. పోచయ్య, జిల్లా నాయకులు జి. దేవదాస్, మహిపాల్ రెడ్డి, ఫయ్యూమ్, నాగ్దర్. పోచయ్య, సాయిలు,సత్యగౌడ్, బాలయ్య, షబ్బీర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదవాని ఇంట్లో సన్న బియ్యం వండాలి... పేదవాని కడుపు నింపాలి

**- బ్లాక్ వైస్ ప్రెసిడెంట్ పల్లాటి అశ్విని**

షాబాద్ మార్చ్ 1(ప్రజా జ్యోతి)



పేదవాని ఇంట్లో సన్న బియ్యం వండాలి, పేదవాని కడుపు నింపాలిఅనే గొప్ప సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిని కార్యక్రమం సర్దార్ నగర్ గ్రామం లో చేవెళ్ల నియోజకవర్గం ఏ బ్లాక్ వైస్ ప్రెసిడెంట్ పల్లాటి అశ్విని చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందిఈ కార్యక్రమం లో సర్దార్ నగర్ గ్రామ అధ్యక్షుడు కళాల్ లక్ష్మణ్ గౌడ్, గ్రామ మహిళా అధ్యక్షురాలు మర్పల్లి అరుణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రేణుక జాదవ్, ఎమ్ రమేష్, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు మహిళలు పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో పేద ప్రజలకు న్యాయం పేదలకు సన్న బియ్యం పథకం





- యెన్కెపల్లి లో రేషన్ దుకాణంలో పేదలకు సన్న బియ్యం పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు
- కాంగ్రెస్ పార్టీ మండల్ అధ్యక్షులు తమాలి మణేయ్య - యెన్కెపల్లి గ్రామ అధ్యక్షులు న్యాలటి రాజేష్

మొయినాబాద్ ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి)

కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో పేద ప్రజలకు న్యాయం పేదలకు సన్న బియ్యం పథకం కింద తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెల్ల రేషన్ కార్డుదారులకు ఇచ్చే దొడ్డ బియ్యంకు బదులుగా కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం కార్యక్రమాన్ని మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తమాలి మణేయ్య మరియు గ్రామ అధ్యక్షులు న్యాలటి రాజేష్ ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణీ చేశారు, ఈ సందర్భంగా అధ్యక్షులు మణేయ్య మాట్లాడుతూ శ్రీమంతులు తినే సన్న బియ్యం ఇకపై పేదలు సైతం తింటారని అధ్యక్షులు మణేయ్య పేర్కొన్నారు, తెలంగాణ వ్యాప్తంగా అర్హులందరికీ తన ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేస్తుంది అని తెలిపారు, రేషన్ కార్డులోని ఒక్కొక్క సభ్యునికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తామని తెలిపారు, పేదలకు కడుపునిండా అన్నం పెట్టేందుకే ఈ సన్న బియ్యం పథకం అమలు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు, ఇది తెలంగాణ ప్రజల అదృష్టమని ఆయన అభివర్ణించారు, ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన సన్న బియ్యం పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు, ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కావాలి రమేష్ ముదిరాజ్, మత్స్యకారుల సంఘం అధ్యక్షులు తలారి భిక్షపతి,యెంగని యాదయ్య,మాజీ సర్పంచ్ న్యాలాటి చందన చంద్రయ్య చేవెళ్ళ రవీందర్,అల్లం వెంకటేష్ గౌడ్, ఈదులకంటి వెంకటేష్ ,న్యాలాటి చిట్టిబాబు,అల్లం సత్యనారాయణ ఏల్గాని సురేష్ జెల్లెల్ల మహిపాల్ యాదవ్ ,ఈదులకంటి కుమార్ బత్తుల ప్రభాకర్ గౌడ్, చేవెళ్ళ అనిల్, యెంగని మల్లేష్, తదితరులు పాల్గొన్నారు,

# భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసినది కాంగ్రెస్ పార్టీ ఐఎన్టీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 1(ప్రజా జ్యోతి)



జగదీర్ గుట్ట ఆసుబెస్ట్ ఆఫ్ కమాన్ వద్ద భవన నిర్మాణ కార్మికుల జనరల్ బాడీ సమావేశం బాలాజీ అధ్యక్షతన నిర్వహించారు ఈ సమావేశంలో ఐఎన్టీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని గత ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని సంక్షేమ బోర్డులో ఉన్న కోట్లాది రూపాయలు దిగమింగినారని అన్నారు భారతదేశంలో అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఉండాలని భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు యూపీఏ ప్రభుత్వ సోనియాగాంధీ నాయకత్వంలో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు కార్మికుల , కష్టజీవుల, శ్రమజీవుల ,మైనార్టీల దళితుల పక్షాన నిలబడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం ప్రజా పాలన వచ్చిందని ఈ ప్రజా పాలన అందరి సంక్షేమం కోసం పనిచేస్తుందని అన్నారు ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాళ్లకు న్యాయం జరుగుతుందని అన్నారు 65 సంవత్సరాలు నిండిన ప్రతి భవాన నిర్మాణ కార్మికునికి కనీసం సంక్షేమ బోర్డు నుండి పదివేలు పింఛన్ ఇవ్వాలని కోరారు భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు అనేక ఉన్నాయని వాటితో పాటు పింఛన్ విషయాన్ని ఐ ఎన్ టి సి తెలంగాణ రాష్ట్రం కమిటీ అధ్యక్షులు గుంజ శీను జాతీయ అధ్యక్షులు అంబటి కృష్ణమూర్తి కార్మిక నాయకుడు చింతల నాగరాజు జాతీయ కార్యదర్శి భూదాలఅమర్ బాబు నడిమింటి నాగరాజు ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి వినతి పత్రం ఇస్తామని అన్నారు హైదరాబాద్ జంట నగరాలలో భవన నిర్మాణ కార్మికులకు అడ్డాలు ఏర్పాటు చేసి కనీసం వసతులు కల్పించాలని కోరుతామని అన్నారు ఈ కార్యక్రమంలో చిట్టి నాడు సిమెంటు హైదరాబాద్ బ్రాంచ్ మేనేజర్ మాధవ రెడ్డి కూకట్పల్లి డివిజన్ ఆర్ మదన్ ,సాయి కార్మికులు పని ప్రదేశాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు రక్షణ వివరాలు చిట్టి నాడుసిమెంటు బృందం వివరించారు ఈ కార్యక్రమంలో జాతీయ ఓబీసీ ఉపాధ్యక్షులు ఏం జనార్ధన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ మైనార్టీ నాయకులు రసీదు భవన నిర్మాణ కార్మిక సంఘం అడ్డా అధ్యక్షులు ఎండి యూసుఫ్ బాలాజీ ఆరోగ్య రెడ్డి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని రద్దు చేయాలి

- సిపిఎం ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకుల అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం
- సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్

చేవెళ్ల ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి):

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని రద్దు చేయాలని సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అలీ దేవేందర్ అన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు ఆధ్వర్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని ఆపాలని ఆ భూములు యూనివర్సిటీకి దక్కాలని సిపిఎం పార్టీ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సెంట్రల్ యూనివర్సిటీ గేటు ముందు శాంతియుతంగా ధర్నా చేస్తున్న సిపిఎం ఎస్ఎఫ్ఐ నాయకులను అరెస్టు చేయడాన్ని సిపిఎం చేవెళ్ల డివిజన్ కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. యూనివర్సిటీ విద్యార్థుల సెల్ఫోన్లు గుంజుకొని వారి తల్లిదండ్రులకు ఫోన్లు చేసి మేము చెప్పినట్లు వినాలి లేకుంటే మీ పిల్లల పైన అక్రమ కేసులు పెడతామని బెదిరించడాన్ని సిపిఎం పార్టీ చేవెళ్ల డివిజన్ కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద నాయకుల మీద నిర్బంధం పెరిగిందని అన్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నాయకులు అనేక మాయ మాటలు చెప్పారని కెసిఆర్ నియంత అని మేం ప్రజా స్వామ్య వాదులమని తెలంగాణ ప్రజలు నమ్మించి ఎన్నికలలో గెలిచారు. అధికార పీఠంపైన కూర్చున్న వెంటనే రేవంత్ రెడ్డి నియంతల వ్యవహరించడం సరికాదన్నారు. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూములను యూనివర్సిటీకి చెందేటట్లుగా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# కల్హేర్ నుంచి కాశీ, అయోధ్యకు. దైవదర్శనానికి పాదయాత్ర గా యువకులు



కల్హే ర్. 1. ఏప్రిల్ ప్రజా జ్యోతి

సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ మండలం బీబీపేట్ గ్రామానికి భక్తులు మారపు సాయిలు, పిట్ల సాయిలు కలిసి మంగళవారం ఉదయం. వారణాసి. కాశీ. విశ్వనాథుని. దర్శనం, అయోధ్య శ్రీరాముని దర్శనం కొరకు పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. యువకులకు ఘనంగా సత్కరించి ఆ అయోధ్య సీతారామ దర్శనార్థ. కలగాలని ఆశీర్వదినంలో ఉండాలని ఆ కాశీనాథునికి కోరుకున్నట్లు గ్రామ ప్రజలు తెలిపారు. స్థానిక పాండురంగ ఆలయ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భజన కీర్తనభక్తులు కిష్టయ్య, లక్ష్మయ్య, మల్లయ్య, అంజయ్య, నాగ గౌడ్, యెన్నం అనిల్ రెడ్డి గ్రామ ప్రజలు పరిసరాల ప్రాంత ప్రజలు తండో పతండాలుగా వచ్చి భక్తులు దర్శనం మంచిగా కలగాలని వారు కోరుకున్నారు.

# ఏఐ ఆధారిత నాన్-ఇన్వేసివ్ చికిత్స ప్రారంభించిన కేర్ హాస్పిటల్స్




హైదరాబాద్, ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి) :

ఆరోగ్య సంరక్షణలో ప్రముఖ సంస్థ అయిన కేర్ హాస్పిటల్స్ జోగో హెల్త్‌తో కలిసి, కృత్రిమ మేధస్సు(ఏఐ) ఆధారిత నాన్-ఇన్వేసివ్ చికిత్సను ప్రారంభించినట్లు కేర్ హాస్పిటల్స్ గ్రూప్ చీఫ్ అఫ్ మెడికల్ సర్వీసెస్ డా.నిఖిల్ మాథూర్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ వినూత్న చికిత్సా విధానం ప్రత్యేకంగా న్యూరో, యూరో, గాస్ట్రో సంబంధిత సమస్యల కోసం రూపొందించినట్లు చెప్పారు. అమెరికాలో అభివృద్ధి చేయబడిన జోగో హెల్త్ సాంకేతికత, ప్రత్యేకమైన వేర్‌బుల్ ఎలక్ట్రో మయోగ్రాఫీ (ఈఎంజీ) సెన్సార్లు, కృత్రిమ మేధస్సు, తక్షణ బయోఫీడ్‌బ్యాక్ ద్వారా నరాల పనితీరును మెరుగుపరిచేలా రూపొందించ బడిందన్నారు. హార్వర్డ్ మెడికల్ స్కూల్, మయో క్లినిక్‌తో పరిశోధనల ద్వారా పరీక్షించబడిన ఈ సాంకేతికత ఇప్పటికే అమెరికా, కెనడా, ఆసియాలోని ప్రముఖ ఆసుపత్రుల్లో ఉపయోగంలో ఉందన్నారు. కేర్ హాస్పిటల్స్ జోనల్ సీఓఓ బిజు నాయర్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు నూతన వైద్య సాంకేతికతలను రోగులకు అందించేందుకు కృషి చేస్తున్నాం అన్నారు. జోగో హెల్త్ సహ వ్యవస్థాపకులు, ప్రెసిడెంట్ శివ నటరాజ్ మాట్లాడుతూ సాంకేతికత ద్వారా రోగుల రికవరీ వేగంగా జరిగే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డా.ఆకాశ్ చౌధరి(క్లినికల్ డైరెక్టర్, సీనియర్ కన్సల్టెంట్ గాస్ట్రో ఎంటరాలజీ), డా.ఉమేశ్ టీ(క్లినికల్ డైరెక్టర్, సీనియర్ కన్సల్టెంట్ న్యూరాలజీ), డా.పి.వంశీ కృష్ణ(సీనియర్ కన్సల్టెంట్, హెచ్ఓడీ యూరోలాజీ), వారి బృందం, విభాగాధిపతులు, సీనియర్ డాక్టర్లు, జోగో హెల్త్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# బాధ్యతలు చేపట్టిన చేవెళ్ల బార్ అసోసియేషన్ కమిటీ



**చేవెళ్ల ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి):**

ఇటీవల నూతనంగా ఎన్నికైన చేవెళ్ల బార్ అసోసియేషన్ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం బార్ అసోసియేషన్ హాల్లో ఎలక్షన్ అధికారులు పాండు రంగారెడ్డి, రవిశంకర్ గౌడ్ సమక్షంలో చేవెళ్ల బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గా మహేష్ గౌడ్, ఉపాధ్యక్షులుగా గౌండ్ల కృష్ణ గౌడ్,నర్సింలు, జాయింట్ సెక్రటరీగా యాదగిరి గౌడ్, ట్రెజరర్ గా రవీందర్ రెడ్డి, లైబ్రేరియన్ గా మల్లేశం, స్పోర్ట్స్ మరియు కల్చరల్ సెక్రటరీగా ప్రభాకర్ రెడ్డి, లేడీ రిప్రజెంటేటివ్ గా గీతా వనజాక్షి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా యాదయ్య, ప్రదీప్ రెడ్డి, ప్రకాశం, శివరాజ్ గౌడ్, రవీందర్‌లు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బార అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధమైతే కఠిన చర్యలు తప్పవు

**-ఎస్సై విఠల్ రెడ్డి**



**తాండూర్ ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి :**

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమైతే కఠిన చర్యలు తప్పవని కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి వ్యాపారులను హెచ్చరించారు. తాండూర్ మండలం గౌతాపూర్ చెక్ పోస్ట్ వద్ద నాపరాతిని తరలిస్తున్న లారీలను తనిఖీ చేయగా అందులో 7 లారీలలో అక్రమంగా ఎలాంటి రాయాల్టీ అనుమతులు లేకుండా నాపరాతి రాయిని తరలిస్తున్నట్లు గుర్తించిన మైన్ శాఖ అధికారులు మంగళవారం రోజు పట్టుకున్నారని కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి, మైన్స్ శాఖ అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమం గా నాపరాతిని తరలిస్తున్న లారీలనుపట్టుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ఈ విధమైన అనుమతులు లేకుండా నాపరాతిని తరలిం చడమే కాకుండా ప్రభుత్వాన్ని నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరి స్తున్నారని చెప్పారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న నాపరాతి వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఏఐ ఆధారిత నాన్-ఇన్వేసివ్ చికిత్సను ప్రారంభించిన కేర్ హాస్పిటల్స్

**శేరిలింగంపల్లి, మార్చ్ 01(ప్రజాజ్యోతి):**

తెలంగాణ ఆంధ్రప్రదేశ్‌లోని రోగులకు న్యూరో, మూత్ర సంబంధిత, జీర్ణాశయ సంబంధిత సమస్యలకు నాన్-ఇన్వేసివ్ చికిత్స అందించేందుకు కేర్ హాస్పిటల్స్ నూతన చికిత్సా విధానాన్ని ప్రారంభించింది. హైదరాబాద్, 01 ఏప్రిల్ 2025 ఆరోగ్య సంరక్షణలో ప్రముఖ సంస్థ అయిన, కేర్ హాస్పిటల్స్, జోగో హెల్త్‌తో కలిసి, కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారిత నాన్-ఇన్వేసివ్ చికిత్సను ప్రారంభించింది. ఈ వినూత్న చికిత్సా విధానం ప్రత్యేకంగా న్యూరో,యూరో గాస్ట్రో సంబంధిత సమస్యలకోసం రూపొందించబడింది.అమెరికాలో అభివృద్ధి చేయబడిన జోగో హెల్త్ సాంకేతికత, ప్రత్యేకమైన వేర్‌బుల్ ఎలక్ట్రో మయోగ్రాఫీ (ఈఎంజీ) సెన్సార్లు, కృత్రిమ మేధస్సు, తక్షణ బయోఫీడ్‌బ్యాక్ ద్వారా నరాల పనితీరును మెరుగుపరిచేలా రూపొందించబడింది. హార్వర్డ్ మెడికల్ స్కూల్, మయో క్లినిక్‌తో పరిశోధనల ద్వారా పరీక్షించబడిన ఈ సాంకేతికత ఇప్పటికే అమెరికా, కెనడా, ఆసియాలోని ప్రముఖ ఆసుపత్రుల్లో ఉపయోగంలో ఉంది.కేర్ హాస్పిటల్స్ గ్రూప్ చీఫ్ అఫ్ మెడికల్ సర్వీసెస్, డాక్టర్ నిఖిల్ మాథూర్ మాట్లాడుతూ, “జోగో హెల్త్‌తో కలిసి పని చేయడం వల్ల రోగులకు మెరుగైన చికిత్స అందించగలుగుతున్నాం. ఇదినాన్-ఇన్వేసివ్, సమర్థవంతమైన మరియు అందుబాటులో ఉండే చికిత్సా విధానం,అని తెలిపారు.కేర్ హాస్పిటల్స్ జోనల్ సీఓఓ బిజు నాయర్‌లి మాట్లాడుతూ...కేర్ హాస్పిటల్స్‌లో, మేము ఎప్పటి




కప్పుడు నూతన వైద్య సాంకేతికతలను రోగులకు అందించేందుకు కృషి చేస్తున్నాం. జోగో హెల్త్ కృత్రిమ మేధస్సు ఆధారిత చికిత్సతో, చికిత్సా విధానాల్లో కొత్త మార్పులు తెచ్చాం.ఇది శస్త్రచికిత్సల అవసరాన్ని తగ్గించి,రోగుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది”అని తెలిపారు. హైదరాబాద్, బంజారా హిల్స్ లోని కేర్ హాస్పిటల్స్ లో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో డాక్టర్ ఆకాశ్ చౌధరి (క్లినికల్ డైరెక్టర్ సీనియర్ కన్సల్టెంట్గా గ్యాస్ట్రోఎంటరాలజీ),డాక్టర్ ఉమేశ్ టీ (క్లినికల్ డైరెక్టర్, సీనియర్ కన్సల్టెంట్ న్యూరాలజీ), డాక్టర్ పి.వంశీ కృష్ణ (సీనియర్ కన్సల్టెంట్, హెచ్.ఓ.డీ. యూరోలాజీ), వారి బృందం, విభాగాధిపతులు, సీనియర్ డాక్టర్లు, జోగో హెల్త్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీతో పేద ప్రజల్లో సంతోషం మాజీ వైస్ ఎంపీపీలు శ్రీనివాస్ రెడ్డి, రామకృష్ణ యాదవ్

**- గడ్డమల్లయ్యగుడలో సన్న బియ్యం పథకం ప్రారంభం**

**యాచారం, ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి):**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యంపంపిణీ పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించింది. మంగళవారం మండల పరిధిలోని గడ్డమల్లయ్య గుడలో నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీని ప్రారంభించారు. వైస్ ఎంపీపీలు శ్రీనివాస్ రెడ్డి, గజ్జి రామకృష్ణ యాదవ్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక పేద ప్రజల సంక్షేమానికి అనుగుణంగా సంక్షేమ కార్యక్రమాలెన్నో చేపడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఓ మంచి ఆలోచనతో పేదలందరి ఆకలి తీర్చాలన్న సంకల్పంతో సన్న బియ్యం పంపిణీ చేపట్టడం శుభ పరిణామం అన్నారు. సన్న బియ్యం పంపిణీతో



పేద ప్రజలకు మరింత మేలు చేకూరుతుందన్నారు. అర్హులందరూ సన్న బియ్యం పంపిణీని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సన్న బియ్యం పంపిణీ తో పేద ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అచ్చన జంగయ్య, నాయకులు మచ్చ లక్ష్మణ్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడడానికి బిఆర్ఎస్ బీజేపీ కుట్రలు పన్నుతున్నాయి

**- అంగులం భూమి కూడా హెచ్ యు సి ది లేదు సుప్రీం కోర్టులో నిరూపించిన ప్రభుత్వం**

**- 400 వందల ఎకరాలు ప్రభుత్వానిదే**

**- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి) :**

విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడడానికి బిఆర్ఎస్ బీజేపీ కుట్రలు పన్నుతున్నాయని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. మంగళవారం గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ప్రస్తుతం వివాదాలు నెలకున్న భూములను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి హెచ్ సియూ స్వాధీనం చేసిందని, దానికి బదులుగా వర్సిటీకి 397ఎకరాలను బదలాయించిందని స్పష్టం చేసింది. దీని పై అప్పటి రిజిస్టర్ సంతకం చేసారని తెలిపారు. కంచ గచ్చిబౌలిలో వేలానికి ప్రతిపాదించిన 400 ఎకరాల్లో ఒక్క అంగుళం భూమి కూడా హైద్రాబాద్ కేంద్రీయ విశ్వ విద్యాలయం (హెచ్ సియూ) భూమి లేదని, ఆ భూమిపై యాజమాన్య హక్కు తనదేనని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసిందని, సుప్రీంలో కేసు గెలిచి రేవంత్ సర్కారు ఇది తెలంగాణ సంపద అని ఆర్డర్ తేగానే ఆర్తనాదాలు, ఆహాకారాలు మొదలయ్యాయి. కొంత మంది రాజకీయ నాయకులు వారి స్వప్రయోజనాల కోసం, స్థిరాస్తి వ్యాపారాల ప్రయోజనాల కోసం విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ప్రజా అవసరాల కోసం కేటాయిస్తామంటే ఓర్చుకోలేకపోతున్నారు. కేటీర్ కి అస్సలు భూముల గురించి మాట్లాడే




అర్హత లేదన్నారు. ధరణి పేరుతో దొంగ పత్రాలు సృష్టించి, లక్షల ఎకరాల భూములు ఆక్రమించుకొని అమ్ముకున్నారు. 19ఏళ్లుగా భూములు వివాదంలో ఉన్నందున చెట్లు పెరిగాయి, అటవీ భూములంటూ తప్పుదారి పట్టిస్తున్నారు. బీఆర్ఎస్, బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. విద్యార్థులను రెచ్చగొడుతున్నారు, యూనివర్సిటీ విద్యార్థి నాయకులు కూడా గమనించాలని మీరు యూనివర్సిటీలో చదువుకోవాలి మనకు కష్టం వచ్చినపుడు, మనకు సౌకర్యాలు లేనప్పుడు ప్రభుత్వాన్ని నిలదీయాలని మేమంతా కూడా విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లోకి వచ్చాము అని అన్నారు. రేవంత్ రెడ్డి గారి నాయకత్వం లో 10 సంవత్సరాల ఆర్థిక విధ్వంశాన్ని చక్కదిద్దుతూ విజ్ఞతతో ముందడుగు వేస్తుంది అన్నారు.

# ప్రతి పేద మహిళలకు సన్న బియ్యంతో కడుపు నిండాలని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ఆకాంక్ష

**– దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించింది**

**– టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి) :**



పౌరసరఫరాల శాఖ తెలంగాణ ప్రభుత్వం ద్వారా తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభోత్సవంకి ముఖ్యఅతిథిగా హాజరై, కూకట్ పల్లి నియోజకవర్గంలో బాలాజీనగర్, అల్లాపూర్ డివిజన్ లలో డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, ఎండి మొయినుద్దీన్ ఆధ్వర్యంలో పలు రేషన్ షాప్ లలో తెల్ల రేషన్ కార్డు ఉన్న మహిళలకు సన్న బియ్యం పథకం కింద లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ పేదలు కూడా సంపన్నులతో సమానంగా సన్న బియ్యం తినే విధంగా సన్న బియ్యంను అందించాలనే గొప్ప ఆలోచన సీఎం రేవంత్ రెడ్డి చేసి ఉగాది పర్వదినాన పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. రాష్టంలోని ప్రతి నిరుపేద కుటుంబ కడుపునింపాలనే లక్ష్యంతో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణి చేస్తుంది అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినప్పటికీ ఇచ్చిన హామీలను అమలు చేయడానికి కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం కృషి చేస్తుంది అన్నారు. సన్న బియ్యం అంటే కేవలం ధనవంతుల తినే ఆహారం గా వుండే, పేదవాడికి అందని ద్రాక్షగా ఉన్న సన్నబియ్యం. అన్నం అంటే పేదలు కేవలం పండుగల సమయంలో తినే రోజులు పోయాయి, నేడు ప్రతి గృహంలో సన్నబియ్యం. ఇది పేదల పక్షం, సంక్షేమ ప్రభుత్వ విజయం. ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియమ్మ, రాహుల్ గాంధీ ఆలోచనలతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ రంగాలలో సువర్ణ పాలనను సీఎం రేవంత్ రెడ్డి అందిస్తున్నారని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం మిగులు రాష్టాన్ని అప్పుల రాష్తంగా చేసినప్పటికీ, గడిచిన 10ఏళ్లలో విధ్వంసం సృష్టించినప్పటికీ అన్నింటీని అదిగమించి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. మంచి పని చేస్తే మమ్మల్ని అభినందించాల్సింది పోయి, బీజేపీ కోడి గుడ్డు మీద ఈకలు పీకే రాజకీయం మొదలుపెట్టింది అన్నారు. పండుగ రోజు కూడా పచ్చి అబద్దాలతో బీజేపీ కి చెందిన కేంద్రమంత్రి ఒక్కరు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించారు. రేషన్ షాపులో మోదీ ఫోటో పెట్టాలని అయన వితండవాదం చేస్తున్నారు. బీజేపీ భాగస్వామిగా ఉన్న పక్క రాష్టంలో కేవలం ముఖ్య మంత్రి ఫోటో ఉంది కానీ ప్రధాన మంత్రి మోదీ లేదనే విషయం తెలియనిది కాదు, మరి తెలంగాణాలో మోదీ ఫోటో ఎందుకు పెట్టాలో వారే చెప్పాలి. కాంగ్రెస్ పార్టీ పథకాల ద్వారా ప్రజలకు చేరువ అయితే తమ పార్టీని ప్రజలు దూరంగా పెడతారని బీజేపీ వారు భావించడం వల్లనే ఇలాంటి అర్ధం పర్ధం లేని డిమాండ్లతో ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఎవరు ఎన్ని విమర్శలు చేసినా తెలంగాణాలో ఉన్న ప్రతి పేద ఇంటికి నెల నెలా సన్న బియ్యం అందించే యజ్ఞానికి సబ్బండ వర్గాలు సహకరిస్తాయని, ప్రతిపక్షాల అబద్ధపు ప్రచారాలను ప్రజలే తిప్పికొడతారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ యాదవ్, డివిజన్ ల మహిళా అధ్యక్షురాళ్లు మారుతీ, భారతమ్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు నాగరాజు, సాధు ప్రతాప్ రెడ్డి, రంగారావు, సుంకన్న, మస్తాన్ రెడ్డి, జమీర్ సాహెబ్, సీనియర్ మహిళా నాయకురాళ్లు స్వరూప, బండి సుధ, మరియు అబ్దుల్లా, రవి ముదిరాజ్, గిరిధర్, సురేందర్, నందు సతీష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేదల అభ్యున్నతికి ముందు చూపు ఉన్న ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**– ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు ఎం.యుగంధర్ రెడ్డి**

**బాలానగర్, ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి) :**



ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల మన్ననలు పొందుతూ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యాన్ని పంపిణీ చేసే కార్యక్రమంలో భాగంగా మంగళవారం సాయినగర్ లోని ఒక రేషన్ షాపులో ఏర్పాటు చేసిన పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి సన్న బియ్యంను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన మాట నిలబెట్టు కుందని అన్నారు. పేద ప్రజలు మార్కెట్లో సన్న బియ్యాన్ని కొనలేని పరిస్థితిని గమనించిన ప్రభుత్వం మహత్తరమైన ఆలోచన చేసి పేదలు కూడా సన్న బియ్యం ఎందుకు తినకూడదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ముందు చూపు ఆలోచన రావడం ఎంతో అబ్బుతమైన కార్యక్రమమని అన్నారు. పేదల కోసం ముందు చూపు కలిగిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అభివర్ణించారు. ఏప్రిల్ 1న పేదలకు పండగ లాంటిదని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డికి రేషన్ షాపు యజమాని వెంకటస్వామి ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఫిషర్మెన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్, కాంగ్రెస్ పార్టీ దళిత నేత జెల్లా శివ,చింటు, మనోజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి సమస్యను తీర్చిన మాజీ కౌన్సిలర్

**పరిగి, ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి)**



పదవి ఉన్నా లేకున్నా ఎల్లప్పుడూ కాలనివాసులకు 14వ వార్డు మాజీ కౌన్సిలర్ సమీనా మీర్ తాహేర్ అలి అందుబాటులో వుంటారని మాజీ కౌన్సిలర్ చేసిన సేవలే నిదర్శనం. మంగళవారం బోరు మోటర్ చెడిపోయి కాలని వాసులకు నీటి ఎద్దడి అవుతుందని తెలిసి మండుటెండల్లో దగ్గరుండి మరమ్మతు చేయించారు. అనంతరం మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ కాలనిలో ఎప్పుడు కూడ నీటి సమస్య లేకుండా చూసుకోవడం తన బాద్యతగా భావిస్తానని, వేసివిలో తరచుగా బోరు మోటర్లు చెడి పోవడం జరుగుతున్న ఎటువంటి ఆలస్యం లేకుండా తక్షణమే యథావిధిగా నీటి సరఫరా జరిగే విధంగా చుస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తోపాటు కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల కోసం సన్న బియ్యం పథకం



**అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 01:**

గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రం బీచుపల్లి గ్రామ పంచాయతీ లో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సన్నబియ్యం పథకాన్ని ఎఐసిసి కార్యదర్శి చతిస్గడ్ ఇన్చార్జి ఎస్ ఏ,సంపత్ కుమార్ ఆదేశాల మేరకు ఎర్రవల్లి మండల అధ్యక్షుడు వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. అనంతరం వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి పేదవాడు సన్నబియ్యం ద్వారా లబ్ధి పొందాలని దేశంలోనే ఎక్కడ లేని విధంగా పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించడం జరిగింది ప్రతి గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం అలాగే రుణమాఫీ,గ్యాస్ పథకం, రైతు భరోసా ఇలా ఎన్నో పథకాలు అమలు చేస్తూ ఆరు గ్యారెంటీలు అలాగే యువత మొత్తం రాజీవ్ యువ వికాసం ద్వారా సబ్సిడీ రుణాలు తీసుకొనిలబ్ధి పొందాలని వారు కోరారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగరాజు, తెలుగు వెంకటన్న,ఆదాం, చిన్న ఎల్లారెడ్డి, బీచుపల్లి,అయ్యప్ప లోకా రెడ్డి,స్థానిక కాంగ్రెస్ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

# అక్రమంగ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత:మద్దూర్ ఎస్సై విజయ్.






**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఏప్రిల్01:**

నారాయణపేట జిల్లా మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలోలి ఎలాంటి అనుమతులు లేకుండా బూనీడు వాగు నుంచి ఈరోజు మధ్యాహ్నం మూడున్నర గంటలకు అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను No.TS06UD 1590, ట్రాలీ నెంబర్ TS 06UD 1589 గల ట్రాక్టర్ డ్రైవర్ పోలీసులను చూసి పారిపోగా అట్టి ఇసుక ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్కు తరలించి ట్రాక్టర్ యజమాని మొగలప్ప పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం. మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు.

## శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి దేవాలయ నూతన కమిటీ ఎన్నిక

కల్వకుర్తి, ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి)



కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలోని శ్రీ లక్ష్మీ చెన్న కేశవ స్వామి నూతన దేవాలయ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు నూతన అధ్యక్షుడిగా సామ సత్యపాల్ గౌరవ అధ్యక్షులుగా మేకల పాండు ప్రధాన కార్యదర్శిగా మేకల కురుమ య్య ఉపా ధ్యక్షులుగా గోరేటి కిరణ్ వెంకటయ్య కోశాధికారిగా తలారి నరేష్‌ను ఆలయ కమిటీ సభ్యులు గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సామ సత్యపాల్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని నాకు కల్పించిన మా సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. నాకు ఈ బాధ్యతను ఇచ్చినందుకు ఆలయ అభివృద్ధికి నిరంతరం తోడ్పాటు అందిస్తానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తలారి ఆంజనే యులు, గోరేటి కిరణ్, సామ రాజు, తలారి పురుషోత్తం, గోరేటి అంజనేయులు, గోరేటి చిన్న జంగయ్య, మేకల వెంకటయ్య, గోరటి ప్రవీణ్, నాగిళ్ల మణిపాల్, రాగుల కిరణ్ ,లక్ష్మయ్య, గోరేటి జంగయ్య, మేకల లక్ష్మయ్య, నాగిల్ల యాదయ్య, బాలస్వామి, తదితరులు ఉన్నారు.

## 108 అంబులెన్స్‌లో ప్రసవం.తల్లి బిడ్డ క్షేమం

రాయపోల్ ఏప్రిల్1 ప్రజా జ్యోతి



దౌల్తాబాద్ మండల పరిధిలోని దొమ్మాట గ్రామానికి చెందిన మహిళకి పురిటి నొప్పులు రావడం తో కుటుంబీకులు 108 అంబు లెన్స్‌కి సమాచారం ఇవ్వగా దౌల్తా బాద్ 108 అంబులెన్స్ సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ భాను, పైలెట్ నర్సింలు అక్కడికి చేరుకొని గజ్వేల్ హాస్పిటల్‌కి తరలించే క్రమంలో మహిళకి పురిటినొప్పులు అధికమవడంతో అంబులెన్స్ సిబ్బంది ప్రసవం చేశారు.. ఆడబిడ్డ కి జన్మనివ్వగా తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారు. గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబీకులు 108 అంబులెన్స్‌కి సమాచారం ఇవ్వగానే సమయానికి వచ్చిన అంబు లెన్స్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. గర్భిణీలు అత్యవసర సమయంలో 108 సేవలను వినియోగించు కోవాలని ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్, జిల్లా కోఆర్డినేటర్ హరి రామకృష్ణ తెలిపారు..

## రేవంత్ రెడ్డిపై అసహనం వ్యక్తం

**– బీఆర్ఎస్ యువ నాయకులు షేక్ సోహెల్**

జహీరాబాద్, ఏప్రిల్ 01( ప్రజా జ్యోతి న్యూస్ )




బీఆర్ఎస్ యువ నాయకులు షేక్ సోహెల్ మాట్లాడు తూ సీఎం రేవంత్ రెడ్డి పై విమర్శలు చేశారు. రైతు భరోసా విషయంలో మరో సారి రేవంత్ రెడ్డి మాట తప్పా రంటూ తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. ఇచ్చిన మాట తప్పడం, రైతులను మోసం చేయడం రేవంత్ రెడ్డికి అలవాటుగా మారిపోయిందన్నారు. దసరాకు ఇస్తామని చెప్పిన నిధులు సంక్రాంతికి కూడా రాలేదని, సంక్రాంతి పోయి ఉగాది వచ్చినా నిధులు విడుదల కాలేదని పేర్కొన్నారు. రైతులు ఎంతగానో ఎదురుచూస్తుంటే వారికి ఈ సారి కూడా నిరాశే మిగిలిందంటూ చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజాపాలన

**– మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి**

కూకట్ పల్లి, ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి) :

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజల ఆరోగ్యాన్ని సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజలకు రేషన్ దుకాణాల ద్వారా పౌష్టిక విలువలు కలిగిన సన్న బియ్యం పంపిణీ ని రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిం చారు. కాంగ్రెస్ పార్టీ మరియూ ముఖ్యమంత్రి స్ఫూర్తితో మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి సూచన మేరకు, కూకట్ పల్లి నియోజకవర్గంలోని 114 కెపిహెచ్ బి డివిజన్ డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షు శేరి సతీష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర సీఎం ఆదేశాల ప్రకారం రేషన్ దుకాణం ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గత పది సంవత్సరాల్లో ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వని ఆనాటి (టిఆర్ఎస్ నిన్నటి బి ఆర్ ఎస్ రేపటి విఆర్ఎస్ పార్టీ) అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటే గరీబి హటావో అనే బాటలో నడుస్తుంది. గతంలో స్వర్గీయ మాజీ ప్రధాని



ఇందిరాగాంధీ రోటీ కపడ ఔర్ మకాన్ అనే నినాదం మీద కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు పేదల పట్ల వెన్నుదన్నుగా ఉంటుందని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే బండారగల్ల సంజీవ రావు,డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్ ,ఫణీంద్ర కుమార్, బి.బ్లాక్ అధ్యక్షురాలు సంధ్య, రేష్మ, యమున, దేవ సహాయం రవి, కొమ్ము బాబు, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, రామ కృష్ణారెడ్డి, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళ నాయకురాలు యూత్ కాంగ్రెస్ నాయకులు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## హెచ్ సి యు భూముల ఆక్రమణ నిలిపివేయాలి

**– పోలీసు ముందస్తు అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు**

**– ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎర్రవల్లి శ్రీనివాస్ బేగరీ అరుణ్ కుమార్**

చేవెళ్ల ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి):

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్ సీ యు) కి సంబంధించిన 400 ఎకరాల భూమిని కార్పొరేట్ కంపెనీలకు అప్ప చెప్పే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎర్రవల్లి శ్రీనివాస్ బేగరీ అరుణ్ కుమార్ అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని ఆపాలని ఉగాది రోజున సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థిని విద్యార్థులపైన పోలీసుల అక్రమ అరెస్టులు చేయడాన్ని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తూ ఏప్రిల్ ఒకటవ తారీఖున సెంట్రల్ యూనివర్సిటీ ముందు ధర్నాకు పిలుపు నిచ్చారు. ధర్నా విజయవంతం కాకూడదని సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులకు మద్దతు లభించకూడదని ప్రభుత్వం పోలీసులతో ఉదయం నాలుగు గంటలకే ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించారు. దీనిని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కమిటీ చాలా తీవ్రంగా ఖండిస్తుంది. కంచె గచ్చిబౌలి లోని 400 ఎకరాల హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ప్రభుత్వం వెంటనే వేలాన్ని ఆపి ఆ భూముల యూనివర్సిటీ కి దక్కేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రేవంత్ రెడ్డికి ప్రతిఘటన తప్పదని విద్యార్థుల సత్తా ఏమిటో చూపిస్తామని




అన్నారు. ఖబర్దార్ రేవంత్ రెడ్డి విద్యార్థులతో ఆడుకోవాలని చూస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వా న్ని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే తమ నిర్ణయాన్ని ఉపసంహరి ంచుకొని 400 ఎకరాల భూముల వేలాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అన్ని విద్యార్థి సంఘాలను కలుపుకొని సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడిస్తామని అన్నారు. పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం ప్రజా స్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు సమీర్,చందు, పామేన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం షాద్నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్

కేశంపేట ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి)

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చేస్తామని షాద్నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ అన్నారు రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన అందరికీ రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యాన్ని పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కేశంపేట మండల కేంద్రంలోని రేషన్ షాప్ నెంబర్ 3 లో నాణ్యతతో కూడిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అన్నిటిని రేవంత్ రెడ్డి హయాంలోని పూర్తి చేస్తామని అన్నారు ప్రతిపక్ష పార్టీలు గత కొన్ని సంవత్సరాలు పరిపాలన చేసి వర్గబెట్టింది ఏమీ లేదు కానీ ఇప్పుడు ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్న ప్రజలు వారిని నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు ఉన్న పేదలందరికీ సన్న బియ్యం అందించాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని తెలిపారు రాబోయే రోజుల్లో మరెన్నో మంచి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టను న్నట్లు ఆయన తెలియజేశారు అభివృద్ధి కార్యక్రమాలకు పార్టీల కతీతంగా రాజకీయ నాయకులు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు సన్న బియ్యం అందుకున్న అర్హులు ప్రభుత్వానికి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ హజామలీ ఎంపీడీవో



రవిచంద్ర కుమార్ రెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ యాదయ్య యాదవ్ మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడ వీరేశం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వరప్ప యూత్ కాంగ్రెస్ అధ్యక్షు లు హన్మగల రమేష్ ఏఎంసీ డైరెక్టర్లు భాస్కర్ గౌడ్ కరుణాకర్ శ్రావణ్ రెడ్డి పల్లె ఆనంద్ కుమార్ గిరి యాదవ్ శ్రీధర్ రెడ్డి సురేష్ రెడ్డి అనసూయమ్మ కరుణాకర్ రెడ్డి తుమ్మల గోపాల్ పెంటయ్య పర్వతాలు రాములు తో పాటు ప్రజలు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

**- ప్రమాదవశాత్తు కాలిపోయిన షాపులను పరిశీలించి వారి కుటుంబాలను 1,16,000/- ఆర్థిక సహాయం అందజేత**

**కల్వకుర్తి,ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి):**

అగ్ని ప్రమాద బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్నారు మంగళవారం కల్వకుర్తి పట్టణంలో బస్టాండ్ వెనకాల గల సుభాష్ నగర్ కాలనీలో అప్నా బజార్ 30 ఏళ్లకు పైగా అన్నదమ్ములు ఇరువురు రెండు దుకాణా ల్లో ఒకరు మారం రాఘవేందర్ గానుగ నూనె మిషిన్ కిరాణం సామాగ్రి మరొకరు మారం రాకేష్ కుమార్ కంప్యూటర్ సేల్స్ సర్వీస్ వ్యాపారాలు నిర్వహిస్తున్నారు సోమవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో క్రింద దుకాణం నుండి షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు చెలరేగి పై దుకాణం వరకు వ్యాపించాయి షాపులు పూర్తిగా దగ్ధం అవడం జరిగింది. ఈ ప్రమాదంలో సుమారు 50 లక్షల మేర నష్టం వాటిల్లడం తో షాపు యజమానులు వారి కుటుంబ సభ్యులు లబోదిబోమంటు న్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సంఘటన స్థలాన్ని పరిశీలించి షాప్ యజమానులను ప్రభుత్వం కరెంటు డిపార్ట్మెంట్ వారు కూడా వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆ కుటుంబాల సభ్యులు రఘు,రాకేష్ కుమార్ ఇంటి దగ్గరికి వెళ్లిన మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కుటుంబంలో సభ్యులనుపరామర్శించి తక్షణమే 1,16,000/- వారికి అందజేశారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం నుంచి వచ్చే సహాయానికి



కృషిచేస్తానని వారు భరోసాని ఎచారు. అనంతరం కల్వకుర్తి పట్టణంలోని నిరుపేద ఆర్యవైశ్యుల ఇంటి నిర్మాణానికి ఉప్పల ట్రస్టు ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీశైలం, కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్య ప్రకాష్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మధు, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు జంగయ్య, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, పూరీ రమేష్, ఖాజా, భగత్ సింగ్, భీమయ్య, ఆర్యవైశ్య సంఘం కల్వకుర్తి అధ్యక్షుడు గంధం ప్రసాద్, వాస శేఖర్,, బాదం రాఘవేందర్, దాచేపల్లి మనోహర్, బీచని బాలకృష్ణ, కల్వ ఆంజనేయులు, ఇరువెంటి రమేష్, మాచిపెది రామస్వామి, బాదం రాఘవేందర్, మాచిపెద్ది అశోక్, నీల లింగం, యన్మనగండ్ల రవి, శివ శ్రీనివాసులు, సంబు ముత్యాలు, దాచేపల్లి తిరుపతయ్య, గుబ్బ ప్రభాకర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పథకం ప్రారంభించిన ప్రజాప్రతినిధులు అధికారులు

**జడ్చర్ల ఏప్రిల్ 01 ప్రజా జ్యోతి**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెల్ల రేషన్ కార్డుదారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సన్న బియ్యం కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొని పథకాన్ని ప్రారంభించారు. మంగళవారం రోజు జడ్చర్ల పట్టణంలోని ఒకటవ రేషన్ షాప్ వద్ద 23,24 మున్సిపాలిటీ పరిధిలో ఉన్న సన్న బియ్యం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రజా ప్రతినిధులు మున్సిపాల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత అదేవిధంగా స్థానిక తహసిల్దార్ నర్సింగ రావు పాల్గొని రేషన్ కార్డులకు చెందిన లబ్ధిదారులకు సన్న బియ్యాన్నీ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజలకు అందించాలన్న నిర్ణయం చరిత్రాత్మక నిర్ణయమని కొత్తవి పాతవి అనేది కాకుండా రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్క లబ్ధిదారునికి సన్న బియ్యం ఇవ్వాలన్నది ప్రభుత్వం



లక్ష్యమన్నారు. రేషన్ కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికి 6 కిలోల బియ్యని పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ కౌన్సిలర్ ఉమా శంకర్, కోట్ల ప్రశాంత్ రెడ్డి, నరసింహులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, పలు రేషన్ షాపుల డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభం

**కోహెడ, ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి):**

కోహెడ మండల కేంద్రంలోని రేషన్ షాప్ నెంబర్ 3813021 గోరిట్యాల సునంద షాప్ నందు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమం బీసీ సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు జరిగింది. ముఖ్య అతిథులుగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని నిర్మల జయరాజ్ పాల్గొని లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో సన్న బియ్యం పంపిణీ ఒక గొప్ప కార్యక్రమమని, ఇది ప్రజలకు పోషకాహార భద్రతను అందించడంలో కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. కార్య క్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద ధర్మయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఖీంరెడ్డి తిరుపతిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గాదాసు రాజేందర్, కోహెడ మండలం తహసిల్దార్ కే సురేఖ, మండల రెవెన్యూ పరిశీలకులు గడ్డం సురేందర్ పాల్గొన్నారు.



అలాగే మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కోహెడ గ్రామ మాజీ సర్పంచ్ లు దొమ్మాట జగన్ రెడ్డి, గోరిట్యాల లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బందెల కిషన్, వేల్పుల వెంకట స్వామి, ముంజ తిరుపతి, గోవిందు రమేష్ ,కోహెడ మండలం రేషన్ షాప్ డీలర్ల సంఘం అధ్యక్షులు రమాదేవి, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రేషన్ షాప్ డీలర్లు మరియు లబ్ధిదారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు

**షాబాద్ ఏప్రిల్ 1(ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా హైతాబాద్ గ్రామంలో గల రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ పొన్న వెంకటరెడ్డి, మాజీ సర్పంచులు ఎండి ఖజామియా పటేల్, జనార్దన్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ గోపాల్ రెడ్డి,గ్రామ కమిటీ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ టేకుల చంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల కృష్ణ, యాదయ్య, ఎండి బురాన్ ,ఎండి అహ్మద్ జానీ,గడ్డ వెంకట్ రెడ్డి, కావలి కృష్ణ, రవి , గౌస్ పాషా, కృష్ణ, శేఖర్ ,ప్రవీణ్, కావలి శ్రీరాములు, శ్రీనివాసు, నర్సింలు ,ఎండి గౌస్ తదితరులు పాల్గొనడం జరిగింది

# అందరికీ సన్నబియ్యం ప్రజా ప్రభుత్వం తోనే సాధ్యం

**- తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి**



**జహీరాబాద్, ఏప్రిల్ 01( ప్రజా జ్యోతి న్యూస్ )**

పట్టణంలో గల ముసానగర్ కాలనీలో తెలంగాణ ప్రభుత్వం (పౌర సరఫరాల శాఖ) రేషన్ దుకాణాల ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తున్న సన్న బియ్యం కార్యక్రమంను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని లబ్ధిదారులకు స్వయం గా అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తీసుకువస్తున్నాం. అందులో భాగంగా ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వచ్చింది అని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎమ్మార్వో రవీందర్, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కండెం. నర్సింహులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి.నర్సిం హారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ భీమయ్య, మాజీ వైస్ యం.పి.పి.వి. రాములు, జమిలాలోద్దిన్, శుక్లవర్ధన్ రెడ్డి, సుభాష్ రెడ్డి, అక్బర్, మల్లారెడ్డి, గుండా రెడ్డి, ఖాసీంపూర్ మాజీ యం.పి.టి.సి రాజు, ఇమామ్ పటేల్ యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

# పేదల వైద్యానికి భరోసా

**- తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్. గిరిధర్ రెడ్డి**



**జహీరాబాద్, ఏప్రిల్ 01( ప్రజా జ్యోతి న్యూస్ )**

సీఎంఆర్ఎఫ్ పేదల వైద్యానికి భరోసా కల్పిస్తుందని తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజున జహీరాబాద్ టౌన్ ఆదర్శనగర్ కాలనీ వారి గెస్ట్ హౌస్ లో న్యాల్కల్ మండలం ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన పెద్దింటి.జీవన్ (లబ్ధిదారుడు) కి తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డిగారు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద ప్రజలు డబ్బులు లేక కార్పొరేట్ ఆసుపత్రులలో చికిత్సలు తీసు కోవడానికి ఉన్న ఇబ్బందులు తొలగించి వారిని ఆదుకునేందుకు సీఎంఆర్ఎఫ్ తోడ్పాటు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాల్కల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.కిరణ్ కుమార్ గౌడ్ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో లబ్ధిదారులకు సన్న బియ్యం సంబరాలు



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 1(ప్రజా జ్యోతి)

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న చౌక దారుల దుకాణంలో పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర మంతా శ్రీకారం చుడుతున్న సందర్బంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి సూచనల మేరకు నియోజకవర్గంలోని 127 డివిజన్ అధ్యక్షులు బి. శివ కుమార్ ఆధ్వర్యంలో రంగారెడ్డి నగర్ లోని ఇంద్ర గాంధీ నగర్ , ఆదర్శ్ నగర్, సుమిత్ర నగర్, మారుతీ నగర్, వెంకట్ రామ్ రెడ్డి నగర్ చౌక దారుల దుకాణలలో పేద ప్రజల కోసం సన్న బియ్యం కార్యక్రమం ప్రారంభించి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కె.జయరాం, మాజీ వార్డ్ మెంబెర్ పెండ్లి భాస్కర్ రెడ్డి, తైలం శ్రీనివాస్, యూసుఫ్, శ్యామ్ బాబు, హన్మి రెడ్డి, అల్తాఫ్, నయీమ్, వెంకటేష్, అనంతరెడ్డి, భాస్కర్ సాగర్, సంతోష్, రాము, మమత, చిన్నమ్మ, లక్ష్మీ రెడ్డి, లక్ష్మి, మంజుల, గీత, ప్రియాంక పాల్గొన్నారు.

# హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు అమ్మడం అన్యాయం.

**– సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్.**

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 1(ప్రజా జ్యోతి)



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లోని దాదాపు 400 ఎకరాల భూమిని చవక ధరకు ప్రవేటు వ్యక్తులకు అమ్మడం భారత కమ్యూనిస్ట్ పార్టీ పూర్తి వెతిరేకిస్తుంది అని ఈ విధానని ఖండిస్తు న్నట్లు ఒక ప్రకటనలో వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మ కాని సీపీఐ పార్టీ పూర్తిగా వెతిరేకిస్తుంది. విద్యార్థులకు ఉపయోగ పడే భూములను కాపాడవలసిన ప్రభుత్వం దానర్జినే ద్యేయంగా ముందుకు వెళ్లాడా పై వారు మండిపడరు. ప్రకృతిని, మూగ జీవులను కాపాడాలని వారు డిమైండు చేశారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వెతిరేకంగా విధానని వెనకకు తీసుకోవాలని లేని పక్షంలో పేద ఎత్తున్న ఆందోళన నిర్వహిస్తాము అని హేచ్చరిం చారు.

# షాబాద్ మండల కేంద్రంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం

షాబాద్ ఏప్రిల్ 1(ప్రజా జ్యోతి)

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పథకాలలో భాగంగా సన్న బియ్యం పంపిణీ గ్రామంలో అర్హులైన నిరుపేద కుటుంబీకులకు బియ్యం పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు షాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ సుబ్రమ న్యేశ్వర రవీందర్ గారు, మాజీ ఎంపిటిసి గుండాల అశోక్ గారు యువ నాయకులు దండు రాహుల్ గుప్తా గారు మరియు తమ్మలి రమేష్ ,అస్మత్ పాషా, అక్తర్ పాషా, గంధం గౌరీశ్వర్, గడ్డం చంద్రయ్య, బేగ రీ సత్తయ్య, పైల్వాన్ తమ్మాలి గౌతమ్ ,ఇక్బాల్ ,మల్లేష్ ముదిరాజ్ రామస్వామి, భేగరి మల్లేష్, మరియు నాయకులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు.

# పలు పోలీస్ స్టేషన్లకు ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్

**– సరిహద్దులో నుండి ఎలాంటివి అక్రమ రవాణా జరగకుండా నిఘా కట్టుదిట్టం చేయాలి**

**– ఆన్లైన్ బెట్టింగ్స్, బెట్టింగ్ ఆప్స్, సైబర్ క్రైమ్స్ గురించి, ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి**

జహీరాబాద్, ఏప్రిల్ 01( ప్రజా జ్యోతి న్యూస్ )




మంగళవారం జహీరాబాద్ టౌన్, రూరల్ మరియు కోహిర్ పోలీసు స్టేషన్ లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ ఆవరణ, సిబ్బంది బ్యారెక్ పరిశుభ్రతను పరిశీ లించారు. అనంతరం స్టేషన్ రికార్డ్లను తనిఖీ చేస్తూ హిస్టరీ షీటర్లను రెగ్యులర్గా తనిఖీ చేస్తూ రికార్డ్లలో అప్ డేట్ చేయాలన్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, ముఖ్యంగా మిస్సింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని, ప్రతి కేసులో నాణ్య మైన, ఇన్వెస్టిగేషన్ చేయాలని యస్ హెచ్ ఓ కు సూచనలు చేశారు. రాష్ట్ర సరిహద్దు పోలీసు స్టేషన్ లైన కోహిర్ జహీరాబాద్ మరియు చిరాగ్ పల్లి ప్రాంతాల నుండి ఎలాంటివి అక్రమ రవాణా జరగకుండా నిఘా కట్టుదిట్టం చేయాలని డియస్పీ కి సూచలనలు చేశారు. సరిహద్దు ప్రాంతాలలో మరియు ప్రధాన కూడళ్లలో సిసి కెమెరాల ఏర్పాటు కు కృషి చేయాలన్నారు. ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్లో భాగంగా ప్రతి రోజు వాహనాల తనిఖీ నిర్వహించాలని, అధిక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతా లను బ్లాక్ స్పాట్ లుగా గుర్తించి, సైన్ బోర్డు లను ఏర్పాటు చేసే విధంగా చూడాలని అన్నారు. ఆన్లైన్ మోసాలు, బెట్టింగ్ యాప్స్, రోడ్డు ప్రమాదాల నివారణ కై ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, యస్.హెచ్.ఓ కు సూచనలు చేశారు. హిస్టరీ షీటర్లు, సంఘవిద్రోహ శక్తులు, అల్లరి మూకలపై ప్రత్యేక నిఘా ఉంటుందని, ఎవరైన చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, అట్టి వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. ఈ తనిఖీలలో ఎస్పీ వెంబడి జహీరాబాద్ డియస్పీ రామ్ మోహన్ రెడ్డి, సిఐ శివలింగం, ఉన్నారు.

# నిరుపేదల కోసం సన్న బియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం

**– నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి..**

నారాయణఖేడ్:



దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రేషన్ ద్వారా నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ పట్టణంలోని 3వ వార్డులో రేషన్ డీలర్ సత్యం రేషన్ షాప్ లో తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ఇచ్చిన హామీలో భాగంగా ప్రతి ఒక్క పేదవానికి ఒక్కొకరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తామని ఇచ్చిన మాట ప్రకారం సన్న బియ్యాన్ని పౌరసరఫరాల శాఖ ద్వారా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేసి పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మరోకసరి రుజువైందనీ అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం కానీ ఏ పార్టీ గాని చేయని ఒక గొప్ప నిర్ణయం పేదలకు సన్న బియ్యం పంపిణీ చేసిన ఏకైక రాష్ట్రం ఏదైనా ఉంది అంటే అది తెలంగాణ రాష్ట్రమే మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. పేద ప్రజల కష్టాలు తెలిసిన పార్టీగా పేదలకు ఏది అవసరం ఉందో తెలిసిన పార్టీగా పేదలకు న్యాయం చేసే పార్టీ ఏదైనా ఉంది అంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ఒకటిగా నెరవేర్చుకుంటూ ఎంత కష్టమైనా పేద ప్రజల కోసం ప్రతి పథకాన్ని అమలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని అన్నారు. మాయ మాటలు చెప్పే బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఎవరు నమ్మే పరిస్థితిలో లేదని అన్నారు . గతంలో నారాయణఖేడ్ మున్సిపాలిటీలో కేవలం బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు గాని నాయకుల యొక్క ఇండ్ల ముందలనే సిసి రోడ్లు కానీ సిసి మురికి కాలువలు వేసుకున్నారు. కానీ మా ప్రభుత్వం ఏర్పడ్డాక పార్టీలతో తేడా లేకుండా ఎక్కడైతే సమస్య ఉందో ఎక్కడైతే ప్రజలకు ఇబ్బంది కలుగుతుందో మొదట అక్కడనే సిసి రోడ్లు గాని సిసి మురికి కాలువలు గాని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం అక్కడికి విచ్చేసిన ప్రజలు మరియు మహిళా సోదరీమణులు ఎంతో సంతోషంతో ఏ ప్రభుత్వం చేయని పనిని మీరు చేసి దాని కుడి సన్న బియ్యం తినే ఈ రోజుల్లో ఒక బిదవాడికి సన్న బియ్యం అందించిన కాంగ్రెస్ పార్టీకి మరియు మీకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ స్వరూప్ శేట్కర్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్, దారం శంకర్ సెట్ తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, హనుమాండ్లు, నర్సింలు, కౌన్సిలర్లు, రాజు పాటిల్ డిప్యూటీ తాసిల్దార్, తాహెర్ ఆలీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, రమేష్ చౌహాన్ కాంగ్రెస్ నాయకులు, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, సత్యం సెట్, నర్సింలు సెట్, మహిళా సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర బంజారా పాస్టర్ ఫెలోషిప్ నూతన కార్యవర్గం

శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 01:




తెలంగాణ రాష్ట్ర బంజారా పాస్టర్ ఫెలోషిప్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం నిజామాబాద్ జిల్లాలో ఎన్నుకోవడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు బానోతు తిమోతి నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యవర్గం ఎన్నికలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన బంజారా ఫెలోషిప్ పాస్టర్స్ అందరూ సమావేశమై, ఈ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. మెదక్ జిల్లా శివ్వంపేట మండలం సీతారాం తాండ గ్రామపంచాయతీకి చెందిన బానోత్ తిమోతి నాయక్ సేవాలను గుర్తించిన బంజారా రాష్ట్ర నాయకులు,ఆయనను తెలంగాణ రాష్ట్ర బంజారా పాస్టర్ ఫెలోషిప్ రాష్ట్ర అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ మేరకు కమిటీ వివరాలు రాష్ట్ర అధ్యక్షుడిగా అధ్యక్షుడు పాస్టర్ బానోత్ తిమోతి నాయక్, ఉపాధ్యక్షుడిగా పాస్టర్ హెబల్, కార్యదర్శిగా పాస్టర్ బి.దావీద్, జాయింట్ సెక్రెటరీగా శ్రీనివాస్ నాయక్, కోశాధికారులుగా బ్రదర్ సర్దార్, జాన్, సలహాదారుడిగా కోటేశ్వరరావు లతో పాటు మరో 12 మందిని కార్య వర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన తిమోతి నాయక్ మాట్లాడుతూ నాపై విశ్వాసంతో రాష్ట్ర అధ్యక్షుడిగా తనను ఎన్నుకున్నందుకు బంజారా నాయకులకు పేరు పేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తునన్నారు. బంజారా పాస్టర్ల అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా, చిత్తశుద్ధితో కృషి చేస్తానన్నారు.

# అత్యుత్తమ వైద్య సేవలు అందించడం విశేషం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





మెదక్ (ప్రజాజ్యోతి) 01, ఏప్రిల్

మెదక్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లలో రోగులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించడం, మెరుగైన నిర్వహణకు  గుర్తింపుగా నిలుస్తాయని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. క్షేత్రస్థాయి పర్యటనలు భాగంగా మనోరబాద్ మండలం కలెక్టర్ మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్, ఓపి రిజిస్టర్, మందులు నిల్వచేయి స్టోర్ రూమ్, పరిశీలించారు. ఆయా వార్డుల్లో రోగులతో నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న సేవలపై ఆరా తీశారు. పలువురు బాలింతలతో మాట్లాడారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా అత్యాధునిక పరికరాలు, మౌలిక సదుపాయాలు, వసతులతో జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులు, సిబ్బంది రోగులకు నాణ్యమైన వైద్య సేవలను అందిస్తున్నారని. జిల్లాలో వైద్య ప్రమాణాలు మెరుగయ్యాయని చెప్పడానికి మరో నిదర్శనమిదేనని, అన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించడం, ఆసుపత్రిలోని అన్ని విభాగాల మెరుగైన నిర్వహణ కు ప్రభుత్వ ఆసుపత్రులు తార్కాణాలు గా నిలుస్తాయనిఅన్నారు .ఈ కార్యక్రమంలోకలెక్టర్ వెంట వైద్యాధికారులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## హెచ్సీయూ 400 ఎకరాల  భూముల్ని రక్షించాలి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అంజయ్య

**- సిపిఎం నాయకుల ముందస్తు అరెస్ట్**

యాచారం, ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి):

హెచ్సీయూ భూముల్ని వేలం వేస్తే ప్రజా సంఘాలు ఊరుకోవని సిపిఎం పార్టీ నాయకులు తమ గొంతెత్తి నినదించారు. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూముల్ని కాపాడాలని యూనివర్సిటీ విద్యార్థుల ఆందోళన నేపథ్యంలో యూనివర్సిటీ గేటు వద్ద ప్రజాసంఘాలు ధర్నా, నిరసనకు పిలుపునివ్వడంతో నిరసనలో పాల్గొనే సిపిఎం పార్టీ నాయకులను మంగళవారం ఉదయం పోలీసులు ముందస్తు అరెస్టు చేసి ఠాణాకు తరలించారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య ఇతరులు మాట్లాడారు. 400 ఎకరాల భూముల్ని రాష్ట్ర ప్రభుత్వం టీజీఐఐసీ ద్వారా వేలం వేసి ప్రభుత్వ ఖజానాను నింపుకునేందుకు ప్రభుత్వం సిద్ధమైందని ఈ చర్యను ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయని అన్నారు. 400 ఎకరాల్లో చెట్లు, పక్షులు ఎన్నో జంతువులు ఉంటున్న ప్రకృతిని, భూముల్ని కాపాడాల్సిన ఆవశ్యకత ప్రభుత్వంపై ఉందన్నారు. మరోవైపు భూముల్ని కాపాడాలని పోరాటం కొనసాగిస్తున్న విద్యార్థులపై



అక్రమంగా కేసులు మోపి వారి భవిష్యత్తుకు అవరోధంగా మారొద్దని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ భూముల వేలాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని అక్రమంగా అరెస్టు చేసిన విద్యార్థుల్ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి వర్గ సభ్యులు పెండ్యాల బ్రహ్మయ్య, చందు నాయక్, మండల కమిటీ సభ్యులు కావలి జగన్,  ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు విప్లవ కుమార్  అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు.

# దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 1(ప్రజా జ్యోతి)

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ హెచ్ సి యు భూములను తెలంగాణ ప్రభుత్వం అమ్మే ప్రయత్నం లో భాగంగా మొన్న రాత్రికి రాత్రి ప్రోక్లైనర్లు పెట్టి మహా వృక్షాలను పెకలించి వేస్తున్న సందర్భంగా యూనివర్సిటీ స్థలాలను కాపాడాలని ఏబీవీపీ, బీజేపీ యువమోర్చ నిరసనకు పిలుపు నియడంతో దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి, బీసీ మోర్చా అధ్యక్షులు ఎంబరి ఆంజనేయులు, యువమోర్చ అధ్యక్షులు యశ్వంత్, శివనాయక్,గణేష్ తదితరులను ముందస్తు అరెస్ట్ చేయడం జరిగింది.మున్సిపాలిటీ అధ్యక్షులు పీసరి కృష్ణా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు పెంక మీదకేని పొయ్యిలో పడ్డట్టు అయింది గత బీఆర్ఎస్, దొందూ దొందే అనే చందంగా తయారయ్యాయి అలవుగాని హామీలు ఇచ్చి అవి నెరవేర్చలేక  ప్రజా ఆస్తులు అమ్మే ప్రయత్నం చేయడం విడ్డూరం ఇలా అమ్ముకుంటూ పోతే భవిష్యత్తులో ప్రజా అవసరాలకు భూమి కరువయ్యే పరిస్థితి వస్తుంది. ఒకదిక్కు అధికార పార్టీ నాయకులు కబ్జాలు ఒకదిక్కు ప్రభుత్వం భూములు అమ్మకాలు ఒక దిక్కు మేము బీజేపీ ఆధ్వర్యంలో కౌన్సిలర్



పీసరి బాలమణి కృష్ణారెడ్డి మరియు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో కలెక్టర్ కి బౌరంపేట్ గ్రామంలో ప్రస్తుత పాఠశాల స్థలం లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు అని వెంటనే 5 ఎకరాల స్థలం కేటాయించగలరని విజ్ఞప్తులు ఇవ్వడం జరిగింది ఇంతవరకు కేటాయింపులు లేవు అని వాపోయారు ఇలా భూములు కబ్జాలు అమ్మకాలు మానుకోవాలని బీజేపీ తరపున డిమాండ్ చేస్తున్నాం

## పిల్లలను చదువుతోపాటు క్రీడల్లో ప్రోత్సహించాలి చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్

చేవెళ్ల ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి):

పిల్లలను చదువుతోపాటు క్రీడల్లో ప్రోత్సహించాలని చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ అన్నారు. మంగళవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలో మోడల్ కాలనీలో ఉమర్ ఫారుక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ... పిల్లలు చదువుతోపాటు ఆటలపై కూడా శ్రద్ధ చూపించాలన్నారు. ప్రస్తుతం పిల్లలు ఎక్కువగా మొబైల్ ఫోన్లో పై శ్రద్ధ చూపుతున్నారని మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలంటే తల్లిదండ్రులు వారి పిల్లలను ఆటలవైపు మొగ్గ చూపేలా ప్రోత్సహించాలన్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నారని పిల్లలు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి తల్లిదండ్రుల కోరికలు నెరవేర్చాలన్నారు. అనంతరం టోర్నమెంట్లో మొదటి విజేత సమీర్ రెండవ విజేత ఆదిల్ బెస్ట్ బ్యాట్స్మెన్ హర్షత్ లకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎస్సై సంతోష్ రెడ్డి, అహ్మద్, మహమూద్, యూసుఫ్, ఖలీద్, నహీద్, రఫిక్, గౌస్, సలీం రషీద్ ఖలీమ్ రియాజ్, ఆనంద్, అమిత్, వహీద్ తదితరులు పాల్గొన్నారు.

## గుడికి వెళుతుండగా బైకు ప్రమాదం... వ్యక్తి మృతి

చేవెళ్ల ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి):



గుడికి బైక్ పై వెళ్తుండగా అతివేగంతో చెట్టును ఢీ కొట్టగా వ్యక్తి మృతి చెందిన ఘటన చెవేళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళ వారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చేవెళ్ల గ్రామానికి చెందిన ఎరుకలి సాయి కుమార్ తండ్రి నరసింహులు వయసు 38 సంవత్సరాలు దివ్య చెల్లి దీపిక బైక్ టీఎస్ 07 ఎఫ్సి 3275 పై శంకర్పల్లిలోని సందీప దేవాలయానికి వెళుతుండగా మార్గమధ్యలో బండారి శ్రీనివాస్ కాలేజ్ దగ్గర బైక్ నడుపుతున్న సాయి కుమార్ అతివేగంగా అజాగ్రత్తగా నడపడంతో రోడ్డు పక్కన గల చెట్టును బైక్ ఢీకొని వారి కింద పడడంతో సాయికుమార్ తలకు బలంగా గాయాలై దివ్య కు స్వల్ప గాయాలు అయ్యాయని వారిని చేవెళ్లలోని పట్నం మహేందర్ రెడ్డి ఆసుపత్రికి తీసుకువెళ్లగా సాయికుమార్ చికిత్స పొందుతూ మరణించినట్టు తెలిపారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అవకాశం కల్పించాలి

**తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ దార్ల. శ్రీనివాస్**



అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి)

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికి తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో  అవకాశం కల్పించి జర్నలిస్ట్ ల స్వంత ఇంటి కలను సాకారం చేయాలని తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దార్ల.శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో దశాబ్దాల కాలంగా జర్నలిస్టుల వృత్తిలో కొనసాగుతూ పగలు రాత్రి అనే తేడా లేకుండా వార్తలను సేకరించి సమాజంలో చోటు చేసుకుంటున్న అవినీతి అక్రమాలను వెలుగులోకి తీసుకువస్తూ జీతాలు లేకుండా సమాజ సేవ చేస్తున్న వారు జర్నలిస్టులన్నారు. తమకంటూ ఒక సొంత ఇల్లు లేకపోవడంతో ఏళ్ల తరబడి అద్దె ఇంట్లో కాలం వెల్లదీస్తూ ఇంటి అద్దె కూడా చెల్లించలేని దయనీయ స్థితిలో నేడు కొందరు జర్నలిస్టులు ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు అని గొప్ప పేరు తప్ప ఆర్థికంగా వారు నిలదొక్కుకుంది ఏమీ లేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం రెండేళ్లకో సారి వర్కింగ్ జర్నలిస్టులకు ఇవ్వాల్సిన అక్రిడిటేషన్ కార్డులు కాలం ముగిసినా గడువును పొడిగిస్తూ పోవడంతో వర్కింగ్ జర్నలిస్టులు నిరుత్సాహానికి లోనవుతున్నారన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం స్పందించి ఇందిరమ్మ ఇళ్ల పథకంలో వర్కింగ్ జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని దార్ల. శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

# వైశ్విక్ కు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

– నవీన్ గుప్తా కుమారుడిగా మండల ప్రజలకు సుపరిచితులు





**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 01:**

శివ్వంపేట మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు శివ్వంపేట ఉమ్మడి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ పులిమామిడి స్రవంతి–నవీన్ గుప్తాల కుమారుడు వైశ్విక్ జన్మదిన వేడుకలు శివ్వంపేట లోని వారి స్వగృహంలో ఘనంగా జరిగాయి. ఉదయం నుండి నవీన్ గుప్తా అభిమానులు సోషల్ మీడియా ద్వారా వాట్సప్ ద్వారా వైశ్విక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వారాల గణేష్, బీస్కుంది అంజయ్య,గౌరీ శంకర్, బిజిలిపురం సత్తయ్య, కమలయ్య గారి వెంకటేష్,వజ్జ శీను,షేక్ అలీ, బాసంపల్లి ప్రభు లింగం గౌడ్, ఆంజనేయులు, మల్లేష్, ఈసారపు శ్రీనివాస్ గౌడ్, ఈసారపు రాజు గౌడ్, కార్తీక్, శ్యామ్, సోను, భరత్, నవీన్ గుప్త అభిమానులు, మండల కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా వైశ్విక్‌ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# శ్రీ శ్రీ శ్రీ శివయోగి శివాచార్య మహాస్వామి వారి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఖేడ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు



**నారాయణఖేడ్, ఏప్రిల్ 01(ప్రజాజ్యోతి):**

తంగడపల్లి జంగమయ్య గుట్టలో స్వామి వారి జన్మదిన వేడుకలు మరియు గోశాల ప్రారంభోత్సవ వేడుకలు పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకలలో నారాయణఖేడ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాలిపటేల్ శివకాంత్, ఖేడ్ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సోఫీ రెహమాన్, మనూర్ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంగమేష్ పాటిల్, నాగల్ గిద్ద మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బిరాదర్ సంతోష్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు సాయి దిగ్వాల్, యూత్ కాంగ్రెస్ నాయకులు సాయి చరణ్, పాండురంగ చారి, సంగమేష్ తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంలో ప్రజా ప్రభుత్వం విఫలం సిపిఎం మండల కమిటీ సభ్యులు దంతుక పెద్దయ్య

– సిపిఎం గ్రామ శాఖ అధ్యక్షులు బర్ల మల్లేష్ యాదవ్

– సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై ఇంటింటా సర్వే



**యాచారం, ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి):**

అపరిష్కృతంగా ఉన్న ప్రజా సమస్యలెన్నో సిపిఎం పార్టీ సర్వేలో వెల్లడైనట్లు సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ దంతుక పెద్దయ్య, సిపిఎం గ్రామ శాఖ అధ్యక్షులు బర్ల మల్లేష్ యాదవ్ అన్నారు. మంగళవారం నానక్ నగర్‌లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పై ఇంటింటి సర్వే నిర్వహించి సమస్యలను తెలుసుకున్నారు. సర్వేలో సమస్యలు ఎన్నో దృష్టికి వచ్చాయని పెద్దయ్య, మల్లేష్ అన్నారు. ఇళ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు, వినియోగదారులకు గ్యాస్ సబ్సిడీ మంజూరు చేయడంలో ప్రజా ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రూ. 500 కే వంట గ్యాస్ ఇస్తామని ప్రకటించినా వంట గ్యాస్ సబ్సిడీ ఊసే లేదన్నారు. సబ్సిడీ కొంతమందికి మాత్రమే ఇచ్చినట్లే ఇచ్చి సబ్సిడీని ఉపసంహరించుకోవడంలో ఆంతర్యం ఏమిటని అన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా పనిచేసిన కూలీలకు రావలసిన బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. ఫార్మాసిటీ భూ బాధితులకు ఎలాంటి హామీ ఇవ్వకుండా గ్రీన్ సిటీ, ఫోర్త్ సిటీ పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అన్నారు. ఫార్మాసిటీ రద్దు, ఫార్మా భూ బాధితులకు ఇచ్చిన హామీని నెరవేర్చే వరకు రాబోయే రోజుల్లో రైతులు, ప్రజల పక్షాన పోరాటానికి సిద్ధం అవుతామని అన్నారు. కార్యక్రమంలో పార్టీ సభ్యులు దంతుక రాములు తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికున్ని పరామర్శించిన బిఎస్పీ పార్టీ నాయకులు



**కోహెడ, ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి):**

కోహెడ మండలం సముద్రాల గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు గోపగోని సుభాష్ గౌడ్ ఇటీవల తాటి చెట్టు మీద నుండి పడి గాయాలపాలైన నేపథ్యంలో, ఆయనను తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మరియు బిఎస్పీ పార్టీ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా గీత కార్మికుల సమస్యలపై చర్చించడంతో పాటు, ప్రభుత్వానికి పలు సూచనలు చేశారు.తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు – బిఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా తాటి చెట్టు మీద నుండి పడి గాయాలపాలైన మరియు మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు 12 కోట్ల రూపాయలు అందించాల్సిన అవసరం ఉంది. అలాగే, గీత కార్మికులకు సురక్షిత పరికరాలను అందించేందుకు 200 కోట్ల రూపాయలు బడ్జెట్‌లో కేటాయించాల్సి ఉండగా, కేవలం 60 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది అని తెలిపారు.అదే విధంగా, గీత కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం బడ్జెట్‌లో కనీసం 1000 కోట్లు కేటాయించాలని, ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ గారిని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, వింజపల్లి మాజీ సర్పంచ్ ఇప్పలపల్లి అనంత రాములు, బిఎస్పీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల శంకర్, కోహెడ మాజీ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు మంద మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర సృష్టించింది..

– పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం..

– ఈ పథకం ద్వారా తెలంగాణలో 89.95 లక్షల రేషన్ కార్డుదారులకు,2.81 కోట్ల మంది లబ్ధిదారులకు లబ్ది..



**శేరిలింగంపల్లి, మార్చ్ 01 (ప్రజాజ్యోతి):**

ఇచ్చిన మాట నెరవేర్చేందుకు నిరంతరం శ్రామిస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి,మంత్రులకు ధన్యవాదాలు తెలిపిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ఈరోజు నల్లగండ్ల గ్రామంలోని రేషన్ దుకాణం నందు పేదలకు పంపిణీ చేసి ప్రారంభించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్.ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ గారు మాట్లాడుతూ ..ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేసే పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు ఉగాది సందర్భంగా హుజూర్ నగర్ వేదికగా ప్రారంభించారని.రాష్ట్రంలోని పేదలందరికీ ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని. రాష్ట్రంలో దాదాపు 84 శాతం మంది పేదలకు ప్రజా ప్రభుత్వం ఉచితంగా సన్నబియ్యం అందించబోతోందని అన్నారు.నేడు ఏప్రిల్ 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అర్హులందరికీ సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని.ఇప్పటివరకు పంపిణీ చేస్తున్న దొడ్డుబియ్యం స్థానంలో సన్న బియ్యం పంపిణీ చేయడం కోసం రూ.2,800 కోట్లు కేటాయించిందని తెలిపారు. రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ఏడాదికి 24 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అవసరం ,ఏడాదిలో రెండు సీజన్లలో సేకరించే సన్నధాన్యాన్ని బియ్యంగా మార్చి ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు పంపిణీ చేసేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ రెడ్డి,కిరణ్, కుమార్, ముకుంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.